# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 17, ఆగష్టు 2025 16 పేజీలు






ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## గొల్లకురుమల రక్త బాంధవుడు శ్రీకృష్ణుడు

ఉత్తర తెలంగాణ కేంద్రంగా గొల్ల కురుమల సాంస్కృతిక సమ్మేళనం

ముఖ్య అతిథిగా హాజరైన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

జానపద కళాకారుల ప్రదర్శనతో శ్రీకృష్ణుని శోభాయాత్ర



కురుక్షేత్ర యుద్ధాన్ని నడిపి ధర్మ పరిరక్షణకు రక్షణ కవచంగా

# శ్రీకృష్ణుడు

2వ పేజీలో...

ప్రభాతవార్త, హనుమకొండ బ్యూరో : ఉద్యమాల పురిటి గడ్డ ఓరుగల్లులో 'యాదవ వెల్ఫేర్ ట్రస్ట్‌వరంగల్' వేదికగా కుడా మాజీ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ ఆధ్వర్యంలో శని వారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉత్తర తెలంగాణ వేదికగా గొల్లకురుమల ఐక్యతను చాటేలా ఈ గొల్లకురుమ సాంస్కృతికం సమ్మేళనాన్ని భారీ ఎత్తున నిర్వహిం చారు. జానపద కళాకారుల ప్రదర్శన, మహిళల బోనాలతో హనుమ కొండలోని గోకుల్ నగర్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా కాళోజీ కళా క్షేత్రం వరకు వేలమందితో శ్రీ కృష్ణుడి శోభా యాత్రను ఘనంగా నిర్వహించారు. రెండువేల మంది గొల్ల కురుమల యువత ఈ శోభా యాత్రలో పాల్గొన్నారు. కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన ఈ వేడుకలకు హర్యానా మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

- ఈ రోడ్ల దుస్థితి మారేదెన్నడూ...!!
- గుంతలమయంగా గంగాపురం, ఆలీంపూర్, నాగిరెడ్డిపల్లి రోడ్లు
- వాహనం ఎదురొస్తే మరోవాహనం నిలుపాల్సిందే..

మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం



బచ్చన్నపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త బచ్చన్నపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల రోడ్లు ఏళ్లతరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రజల ప్రయాణం దుర్భరంగా మారుతుంది. అటు ప్రజాప్రతినిధులు కానీ అధికారులు కానీ పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తుం డడంతో ఆయా రోడ్లపై ప్రజలు నరకయాతన అనుభవిస్తూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. కొన్ని సంద ర్భాలలో ఈరోడ్లవెంట నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తూ మాకేం అన్నవిధంగా వ్యవహరిస్తుండడంతో ఆయారోడ్ల వెంట ప్రయాణించే ప్రజలు అధ్వాన్నంగా తయారైన రోడ్ల దుస్థితి మారేది ఇంకెన్నాళ్లు..

2వ పేజీలో...



## ఇంకెన్నాళ్లు... ఇంకెన్నేళ్లు...!

ఉద్యోగం మే కాదు

## ఉద్యమాలు అతని ఊపిరి



2వ పేజీలో...

# కురుక్షేత్ర యుద్ధాన్ని నడిపి ధర్మ పరిరక్షణకు రక్షణ కవచంగా శ్రీకృష్ణుడు

గొల్లకురుమల రక్త బాంధవుడు శ్రీకృష్ణుడు

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఉత్తర తెలంగాణ కేంద్రంగా గొల్ల కురుమల సాంస్కృతిక సమ్మేళనం

ముఖ్య అతిథిగా హాజరైన హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

జానపద కళాకారుల ప్రదర్శనతో శ్రీకృష్ణుని శోభాయాత్ర



**ప్రభాతవార్త, హనుమకొండ బ్యూరో :** ఉద్యమాల పురిటి గడ్డ ఓరుగల్లులో 'యాదవ వెల్ఫేర్ ట్రస్ట్‌వరంగల్' వేదికగా కుడా మాజీ చైర్మన్ ఎస్. సుందర్ రాజ్ ఆధ్వర్యంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉత్తర తెలంగాణ వేదికగా గొల్లకురుమల ఐక్యతను చాటేలా ఈ గొల్లకురుమ సాంస్కృతికం సమ్మేళనాన్ని భారీ ఎత్తున నిర్వహించారు. జానపద కళాకారుల ప్రదర్శన, మహిళల బోనాలతో హనుమకొండలోని గోకుల్ నగర్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా కాళోజీ కళాక్షేత్రం వరకు వేలమందితో శ్రీ కృష్ణుడి శోభాయాత్రను ఘనంగా నిర్వహించారు. రెండువేల మంది గొల్ల కురుమల యువత ఈ శోభాయాత్రలో పాల్గొన్నారు. అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించిన ఈ వేడుకలకు హర్యానా మాజీ గవర్నర్, మాజీ కేంద్ర మంత్రి దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాకారులు వేడుకల్లో గొల్లకురుమ సంస్కృతి సంప్రదాయాలను కళ్లకు కట్టేలా ప్రదర్శనలు ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగాం, మహబూబాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన గొల్లకురుమలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కుల, మత, వర్గాలకు అతీతంగా ప్రజలు ఈ శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగస్వాములు అయ్యారు. ఈ సందర్భంగా యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ అధ్యక్షుడు సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో మూడో సారి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పెద్ద ఎత్తున నిర్వహించామని తెలిపారు. కురుక్షేత్ర యుద్ధాన్ని నడిపి ధర్మ పరిరక్షణకు రక్షణ కవచంగా నిలిచి భగవత్ బంధువుడిగా నిలిచిన శ్రీకృష్ణుడు గొల్లకురుమల రక్త బాంధవుడని, ఆ పరమాత్ముడి డీఎన్ఏ, మా డీఎన్ఏ ఒక్కటే నని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. దేశంలోనే అతి విశిష్టమైన అనంత పద్మనాభ స్వామి దేవాలయ నిర్మాణ ఘనత యాదవులదయితే, కలియుగ క్షేత్రం తిరుమల తిరుపతిలో తొలి దర్శనం యాదవులదే కావడం, గోల్కొండ కేంద్రంగా రాజ్యపాలన చేయడం ఈ జాతి విశిష్టతకు అద్దం పడుతోందని అన్నారు. సమాజ గమనంలో గొల్లకురుమల ఐక్యత అత్యవసరమైందని, అన్ని వర్గాలతో మమేకమవుతూ హైందవ సంస్కృతిని, గొల్లకురుమల సాంస్కృతిక వైభవాన్ని మేళవించి భావి సమాజ నిర్మాణానికి పునాది వేయాల్సిన పరిస్థితి ఆవశ్యమైందని సుందర్ రాజ్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి వైస్ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్,మాజీ చీఫ్ విప్ వినయభాస్కర్, మాజీ ఎమ్మెల్యేలు ఎం. ధర్మారావు,వన్నాల శ్రీరాములు, కొండేటి శ్రీధర్,గొర్రెల, మేకల పెంపకందారుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ కన్నెబోయిన రాజయ్య యాదవ్, మాజీ జెడ్పీ చైర్మన్ సాంబారి సమ్మారావు, బీజేపీ నాయకులు రావు పద్మారెడ్డి, గంటా రవికుమార్, అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గిరబోయిన రాజయ్య యాదవ్, యాదవ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యుడు కెంచ కుమారస్వామి, కార్పొరేటర్ జక్కుల రమా రవీందర్,అశోక్, సినీ, టీవి కళాకారులు కోమలి, మల్లిక్ తేజ, యశోద, నక్క శ్రీకాంత్,అనిత,లావణ్య,మోనిక,యాదవ మహాసభ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బండారు దత్తాత్రేయ స్వీయ రచన "ప్రజలకథే నా ఆత్మకథ" పుస్తకావిష్కరణ హర్యానా మాజీ గవర్నర్, సీనియర్ రాజకీయ నాయకుడు బండారు దత్తాత్రేయ రచించిన "ప్రజలకథే నా ఆత్మకథ" పుస్తకావిష్కరణ శనివారం హనుమకొండ లో ఘనంగా జరిగింది. ఓరుగల్లు సిటిజన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఫోరం కన్వీనర్, ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ సమ్మిరెడ్డి అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బండారు దత్తాత్రేయ పుస్తకావిష్కరణ చేశారు. అనంతరం ఈ పుస్తకాన్ని ప్రముఖ సాహితీవేత్త, సహృదయ సాహితీ సాంస్కృతిక సంస్థ అధ్యక్షులు డాక్టర్ గన్నమరాజు గిరిజామనోహర్ బాబు సమీక్షి స్తూ ఒక సామాన్య కుటుంబం నుండి గవర్నర్ స్థాయికి ఎదిగిన దత్తాత్రేయ రాజకీయ జీవితాన్ని వివరించే ఈ పుస్తకం కొత్తగా రాజకీయాల్లోకి వస్తున్న యువ రాజకీయవేత్తలకు ప్రేరణ ఇస్తుందన్నారు.ఈ సందర్భంగా వరంగల్ తో బండారు దత్తాత్రేయకు ఉన్న అనుబంధాన్ని స్థానిక సీనియర్ బిజెపి నాయకులు వివరించారు. ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో బిజెపి నాయకులు తక్కళ్లపల్లి రాజేశ్వరరావు, వన్నాల శ్రీరాములు, మార్తినేని ధర్మారావు, మాజీ ఎంపీ సీతారాం నాయక్ తో పాటు పెద్ద సంఖ్యలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, స్వయం సేవకులు, దత్తన్న అభిమానులు, నగరంలోని ప్రముఖులు పాల్గొన్నారు.

## ఉద్యోగం మే కాదు
# ఉద్యమాలు కూడా అతని ఊపిరి

**ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

సమాజంలో అసమానతలు తొలగి సమ సమాజం ఏర్పడాలని పరకాల ప్రాంతంలో నిరంతరం పోరాటాలు కొనసాగుతున్న నేపథ్యంలో రౌతు రమేష్ కుమార్ తండ్రి రౌతు మనోహర్ బంధుమిత్రులు సహచరులు కమ్యూనిస్టు శ్రేణులు చేస్తున్న స్వరాజ్య పోరాట స్ఫూర్తి తెలంగాణ సాయుధ పోరాటంలో కష్ట నష్టాలకు ఓర్చి కమ్యూనిస్టు నాయకునిగా ఎదిగిన కుటుంబంలో ఆగస్టు 2, 1964న జన్మించిన రౌతు రమేష్ కుమార్. పువ్వు పుట్టగానే పరిమళించినట్టు బాల్యములోనే చదువుతో పాటు పోరాటాలను చదువుతూ రావడం జరిగింది. నిరుపేద దళిత కుటుంబంలో జన్మించి పట్టుదలతో స్థానిక సాంఘిక సంక్షేమ పాఠశాలలో పదో తరగతి వరకు చదివి విద్యార్థి ఉద్యమం ఏఐఎస్ఎఫ్ చదువు, పోరాడు అనే నినాదాన్ని అందుకొని విద్యార్థి సమస్యలపై స్పందించడం జరిగినది. ప్రభుత్వ జూనియర్ కళాశాల హనుమకొండలో ఇంటర్ విద్యను పూర్తి చేసి ఆర్ట్ అండ్ సైన్స్ కళాశాలలో డిగ్రీ పూర్తి చేయడం జరిగినది. కళాశాల విద్య చదువుతోపాటు సమాజాన్ని అధ్యయనం చేయడం నేర్పించడం జరిగినది, ఈ నేపథ్యంలో తన అభిప్రాయాలను తన పరిశీలనకు వచ్చిన దానిని తాను సత్యమనుకున్నదానిని చెప్పడానికి ఎవ్వరేమి అనుకున్నా ముక్కు సూటిగా చెప్పే అలవాటు కలిగిన వాడుగా విమర్శలను ఎదుర్కొంటూ నిష్కర్షంగా ముందుకు నడిచిన వర్గ వర్ణ నిర్మూలన ఉద్యమంలో ఎదిగి వచ్చిన సామాజిక ఉద్యమ నేత కామ్రేడ్ రమేష్ అన్న. ఆశయాలు అభిప్రాయాలు సందర్శించని ఉద్యమ జీవితం నిస్సారమని భావించి వర్గ పోరాటాల కమ్యూనిస్టు ఉద్యమము నుండి దళిత బహుజన విముక్తి పోరాటాల వైపు సాగిపోతున్న సాహసి, ఉద్యమంలో పరిచయం ఏర్పడిన ప్రమీలను ఆదర్శ వివాహం చేసుకొని వరకట్న దురాచారం పై తిరగబడిన ఆచరణవాది సాంఘిక విప్లవ నేత సామాజిక విప్లవ స్వాప్నికుడు నేటి డిబిఎఫ్ నేత రౌతు రమేష్ కుమార్ ఎందరికో ఆదర్శ ప్రాయుడుగా నిలవడం ఎంతో ఆనందదాయకం. సమాజంలో వర్గంతో పాటు వర్ణ వ్యవస్థ కూడా ప్రజల్ని పీడిస్తూ వివక్షతో అవమానిస్తూ దోపిడిని వివక్షతను కొనసాగిస్తున్న బ్రాహ్మణీయ పాసిస్ట్ పెట్టుబడిదారీ వ్యవస్థను నిర్మూలించడానికి వర్గ పోరాటాలతో పాటు సామాజిక విప్లవ పోరాటాలను సమ్మేళనం చేస్తూ కారల్ మార్క్స్, ఎంగిల్స్ తో పాటు మహాత్మ జ్యోతిరావు పూలే, డాక్టర్ భీమ్ రావు అంబేద్కర్ ల భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లడం తోటే మనువాదానికి ప్రత్యామ్నాయమని దళిత బహుజన ఫ్రంట్ ను డి బిఎఫ్ సమర వేదికగా చేసుకుని డి బి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగడం సామాజిక ఉద్యమ శక్తులకు ఎంతో స్ఫూర్తిదాయకం.దేశంలో వర్గ పోరాటాలు విజయవంతమైన కుల వివక్షత దానంతట అదే రద్దు కాదు కనుక వివక్షత లేని కుల రహిత సమాజం వచ్చిన వర్గ దోపిడి ఆగదు కనుక వర్గ కుల రహిత సమాజ నిర్మాణానికి సామాజిక పోరాటాలు వర్గ పోరాటాలు ఐక్య సంఘటనతో ఉద్యమించాలని ఆకాంక్షిస్తున్న సామాజిక ఉద్యమ నేత మిత్రుడు రైతు రమేష్ అభినందనీయుడు.20 25 ఆగస్టు 31న పదవీ విరమణ పొందుతున్న నేపథ్యంలో పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం, పదవీ విరమణ అనగా పని చేసే ప్రదేశం మారుతుంది, పని వేళలు మారుతాయి, ఆదేశించే నిర్దేశించే అధికారులు సంస్థ మారుతుంది తప్ప మరొకటి కాదు. విద్యుత్ సంస్థలో లైన్మెన్ నుండి లైన్ ఇన్స్పెక్టర్ వరకు పదోన్నతి పొంది 32 సంవత్సరాలు విద్యుత్ వినియోగదారుల విద్యుత్ అధికారుల మన్ననలు పొంది పదవి విరమణ పొందుతున్న మిత్రుడు రమేష్ రానున్న కాలములో కుటుంబంతోపాటు సమాజ సేవకు మరింతై త్యాగంతో సేవ చేయుటకు ముందుకు రావాలని సిపిఐ సీనియర్ నాయకుడు రాజమౌళి, సిపిఐ సీనియర్ నాయకురాలు జ్యోతి, భారత్ బచావో చైర్మన్ దొమ్మటీ ప్రవీణ్ కుమార్,రమేష్ స్నేహితులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తున్నారు.





# ఇంకెన్నాళ్లు... ఇంకెన్నేళ్లు...!

- ఈ రోడ్ల దుస్థితి మారేదెన్నడూ...!!

- గుంతలమయంగా గంగాపురం- నాగిరెడ్డిపల్లి..

ఆలీంపూర్ - నాగిరెడ్డిపల్లి రోడ్లు

- వాహనం ఎదురొస్తే మరోవాహనం నిలుపాల్సిందే

- మరమ్మతులు చేపట్టడంలో నిర్లక్ష్యం

**బచ్చన్నపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త** బచ్చన్నపేట మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల రోడ్లు ఏళ్లతరబడి మరమ్మతులకు నోచుకోకపోవడంతో ప్రజల ప్రయాణం దుర్భరంగా మారుతుంది. అటు ప్రజాప్రతినిధులు కానీ అధికారులు కానీ పట్టీపట్టనట్లుగా వ్యవహరిస్తుం డడంతో ఆయా రోడ్లపై ప్రజలు నరకయాతన అనుభవిస్తూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. కొన్ని సంద ర్భాలలో ఈరోడ్లవెంట నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రం నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరిస్తూ మాకేం అన్నవిధంగా వ్యవహరిస్తుండడంతో ఆయారోడ్ల వెంట ప్రయాణించే ప్రజలు అధ్వాన్నంగా తయారైన రోడ్ల దుస్థితి మారేది ఇంకెన్నాళ్లు..

## ఇన్నేళ్లు ఇలా నరకం చూడాల్సివస్తుందని వాపోతున్నారు.....

ఆలింపూర్ - గంగపూరం క్రాస్ నుంచి నాగిరెడ్డిపల్లి గ్రామాలకు ప్రయాణించే రహదారి దెబ్బతిని ప్రమాద కరంగా మారింది.గంగాపూరం నుంచి నాగిరెడ్డిపల్లి నుండి హనుమాన్ పేట కాలనీ వరకు పలు ప్రదేశాల్లో బీటీ లేచి గుంతలమయమైంది. విస్తరణకు నోచుకోకపో వడంతో పాటు కనీసం మరమ్మతులు చేపట్టడంలో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖఅధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుంటడంతో స్థానికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని ఆలింపుర్ గంగాపురం క్రాస్‌రోడ్డు నుంచి గంగపూరం, నాగిరెడ్డిపల్లికాలనీ మీదుగా హనుమాన్‌పేట, పడమటికేశ్వపూర గ్రామాలకు చేర్యాల, రాజపేట, గజ్వేల్ తదితర మండలాలకు ప్రయాణిస్తుంటారు. నిత్యం ఆటోలు, ప్రైవేటు వాహనాల రాకపోకలతో ఈదారి రద్దీగా ఉంటుంది. చాన్నాళ్లక్రితం రోడ్డు నిర్మాణం చేపట్టడంతో మూలమలుపుల వద్ద రోడ్డు పాడై పోయింది. బీటీ లేచి గుంతలమయపడంతో ప్రమాదకరంగా మారింది. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా గుంతల్లో నీరు నిల్వఉండి ఆయా ప్రదేశాలు చిత్తడిగా మారాయి. చీకట్లో గుంతలు కనిపించక వాహనదారులు అదుపుతప్పి కిందపడి గాయాలపాలవుతున్నారు. చాన్నాళ్ల క్రితం ఆలింపూర్ నుంచి నాగిరెడ్డిపల్లి మార్గానికి రోడ్డు వేశారు. వాహనం ఎదురుగా వస్తే మరోవాహనాన్ని నిలుపుకుంటున్న దుస్థితి నెలకొంది. ఆయాగ్రామాల ప్రజల రాకపోకలతో ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాలు నిలిచిపోతూ ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షానికే రోడ్డు పరిస్థితి అతీగతీ లేకుండాపోయింది. ఇకనైనా ప్రజాప్రతినిధులు, ఆర్ అండ్‌బీ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## నరకప్రాయంగా ఉంది..: బంగారు మహేష్



గంగపురం క్రాస్ నుంచి హనుమానుపేట వరకు రోడ్డు భారీగా దెబ్బతిని గోతులు ఏర్పడటంతో ప్రయాణం నరకప్రాయంగా ఉంది. గంగాపూర్ నుండి నాగిరెడ్డిపల్లి నుండి హనుమాన్‌పేట వరకు ఉన్న మూలమలుపు వద్ద రోడ్డు కోతకు గురైంది. వాహనాలు దిగబడుతున్నాయి. మరమ్మతులు చేపట్టక పోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. అధికారులు స్పందించి గుంతల పూడ్చివేతకు చర్యలు తీసుకోవాలి.

# రైతన్న కన్నీటి గాద.. తీర్చేది ఎవరు

**-మానుకోట జిల్లాలో యూరియా కష్టాలు**

**-సొసైటీల వద్ద బారులుతీరిన రైతులు**

**-రోజుమొత్తం నిల్చున్నా దొరికేది ఒక్క బస్తా మాత్రమే**

మహబూబాబాద్ టౌన్, ఆగస్టు16,ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినా రైతన్నలకు మాత్రం యూరియా కొరత తప్పడం లేదు. వర్షాకాల సీజన్ కావడంతో పంటకు యూరియా అవసరం ఉండడంతో రైతులు సొసైటీ చుట్టూ పడిగాపులు కాస్తున్నారు. ఉదయం నాలుగు గంటలకే వచ్చి క్యూలైన్లో నిలబడి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ పనులను పక్కకు పెట్టి యూరియా కోసం రోజుల తరబడి తిరుగాల్సి వస్తుందని రైతన్నలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతన్న కన్నీటి గాద ఎవరికి పట్టిం లేదని విచారం వ్యక్తం చేస్తున్నారు. ఏ ప్రభుత్వం వచ్చిన రైతుల కష్టాలు మాత్రం మారడంలేదని, రోజురోజుకు ఇంకా ఎక్కువ అవుతున్నాయే తప్పా ఏమాత్రం తగ్గడం లేదని వారు విమర్శిస్తున్నారు. రోజుమొత్తం క్యూలైన్లో నిల్చుంటే కేవలం ఒక



యూరియా బస్తా మాత్రమే వస్తుందని దాంతో పాటు కొత్తగా నానో యూరియా లిక్విడ్ బాటిల్‌ను కూడా తీసుకోవాలని ఇబ్బందులు పెడుతున్నారన్నారు. పెట్టుబడి సీజన్ కావడంతో రైతుల వద్ద డబ్బులు లేక అప్పులు తెచ్చి పంటను సాగుచేస్తే మొత్తం డబ్బులు యూరియాకే సరిపోవడం లేదన్నారు. పంట అదును దాటాక యూరియా వస్తే ఏం చేసుకోవాలని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా మొత్తం యూరియా కొరత ఉండడంతో రైతన్నలకు ఏం చేయాలో తెలియడం లేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకొని యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.




## 19వ వార్డు రెడ్డి కాలనీని సందర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్

భూపాలపల్లి,ఆగస్టు 16, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణ పరిధిలోని 19వ వార్డు రెడ్డి కాలనీలో వర్షాల కారణంగా వరద ప్రభావిత ఇళ్లను పరిశీలించిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు వరద నీరు ప్రవేశించిన వారి ఇళ్ళలోకి వెళ్ళి వారిని పరామర్శించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం వల్లే వర్షపు నీరు ఇళ్లలోకి చేరుతోందని గుర్తించి, వెంటనే డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని సంబంధిత మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా రాబోయే రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లద్దనీ, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ పోల్ లకు దూరంగా ఉండాలని , అన్నీ శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలని భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, మునిసిపల్ కమిషనర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక మంత్రి పరామర్శ

భీమదేవరపల్లి ఆగస్టు 16 ప్రభాతవార్త: మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ లో గన్మెన్ కుటుంబాన్ని రాష్ట్ర కార్మిక మంత్రి వివేక్ పరామర్శించారు. శనివారం రోజున కార్మిక మంత్రి గన్మెన్ ముష్కు ముష్కి రవి, తల్లి లచ్చమ్మ సంవత్సరికం సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గన్మెన్ ముష్కు రవి, ఏ ఆర్ సి ఐ ముష్కి రజినీకాంత్ చెన్నూరు కాంగ్రెస్ నాయకులు కరుణా సాగర్ రావు, హేమంత్ రెడ్డి గజ్జల రమేష్ ,మంగరామచంద్రం, జక్కుల అనిల్, మాడుగుల కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు



## పురుగుమందు తాగి మహిళ మృతి

**అనాథలైన నలుగురు పిల్లలు**

పినపాక,ప్రభాత వార్త,ఆగష్టు 16. క్షనికావేశంలో పురుగుమందు తాగి మహిళ మృతి చెందిన ఘటన మండలంలో శనివారం చోటుచేసుకుంది.ఇ బయ్యారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మల్లారం గ్రామానికి చెందిన కుంజా సమక్క అనే వివాహిత గురువారం పురుగుమందు సేవించి ఆత్మహత్యయత్నం చేసుకుంది.గమనించిన కుటుంబ సభ్యులు మెరుగైన వైద్య సేవల నిమిత్తం భద్రాచలం ఏరియా హాస్పిటల్ లకు తరలించారు.చికిత్స పొందుతూ శనివారం మృతి చెందింది అని తెలిపారు. మృతురాలి భర్త గత 5 సంవత్సరాల క్రితం చనిపోయాడు. మృతురాలికి ముగ్గురు నలుగురు పిల్లలు ఉన్నారు. తల్లిదండ్రులు ఇద్దరు చనిపోవడంతో నలుగురు పిల్లలు అనాధలు అయ్యారు.ఘటన పైకేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-పలిమెల ఎస్సై జె.రమేష్**

కాళేశ్వరం, ఆగస్టు 16, ప్రభాతవార్త

పలిమెల మండలం ప్రజలకు అప్రమత్తంగా ఉండాలని, కడెం ప్రాజెక్టు వరద గేట్ల నుండి నీళ్లను వదిలినందు వలన, వర్షాల కారణంగా వరద వస్తున్నందున ఎల్లంపల్లి ప్రాజెక్ట్ యొక్క గేట్లు ఎత్తి నీళ్ల కిందకు వదిలే అవకాశం ఉన్నందున మరియు లక్ష్మీ ్మ (మేడిగడ్డ) బ్యారేజ్ వద్ద అన్ని గేట్స్ ఎత్తి ఉండడం వలన గోదావరి నది పరివాహక ప్రాంతంలోకి ఏ సమయంలో నైనా వరద నీరు భారీగా వచ్చే అవకాశం ఉందని ఎస్సై రమేష్ తెలిపారు.కావున చేపలు పట్టేవారు గాని, పశువుల కాపారులు గాని, గొర్రెల కాపారులు గాని వెళ్లకుండా అలాగే రైతుల చేనులు, పోలాలు ఏమైనా నది పరివాహక ప్రాతంలో ఉంటే అటు వైపుకి వెళ్లకుండా అప్రమత్తంగా ఉండవలెనని కోరారు. అలాగే రానున్న రోజుల్లో ఉన్న వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాలు, వాగులు, కాలువలు దాటకూడదని, వరదల దృష్ట్యా ఏదైనా సమస్య ఉంటె పలిమెల పోలీస్ స్టేషన్‌కు గాని లేదా డయల్ 100కు గాని సంప్రదించాలని పలిమెల ఎస్ఐ రమేష్ తెలిపారు.

# కుటుంబానికి ఆసరాగా ఎన్ఎఫ్‌బీఎస్ పథకం

**- పథకంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : కుటుంబానికి ఆసరాగా నిలిచే వ్యక్తి అకస్మాత్తుగా కన్నుమూస్తే.. ఆ కుటుంబం ఆర్థికంగా కుప్పకూలిపోతుందని....ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అండగా నిలిచేందుకు.. (ఎన్.ఎఫ్.బీఎస్)జాతీయ కుటుంబ ప్రయోజన పథకం" ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శనివారం ఒకప్రకటనలో తెలిపారు.ఈపథకం ద్వారా పేదరికపు గీతకు దిగువనఉన్న కుటుంబాల్లో.. కుటుంబ పెద్ద మరణించినప్పుడు ఒకేసారి రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని అందుతుందని తెలిపారు.

**- అర్హతలు...:-**

మరణించిన కుటుంబపెద్ద 18 నుండి 59 సంవత్సరాల మధ్యవయస్సు కలిగి ఉండాలి.

అట్టి కుటుంబం బీపీఎల్ ఫామిలీ (దారిద్ర్య రేఖ దిగువన ఉండాలి).

సహజ మరణం లేదా ప్రమాదవశాత్తు సంభవించిన, మరణం ఏదైనా, మరణించిన రెండేళ్లలోపు దరఖాస్తు



చేసుకోవాల్సి ఉంటుంది.

ఈ ఆర్థిక సహాయం సాధారణంగా కుటుంబంలోని వితంతువుకు లేదా అవివాహిత కుమార్తెకు లేదా వృద్ధ తల్లి/తండ్రిలకు లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో ఈ పథకం అమలుకు క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెడుతున్నారని, ఎప్పటికప్పుడు వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో అప్లోడ్ చేయడం వల్ల ఇప్పటివరకు 954మంది దరఖాస్తులను అప్లోడ్ చేయగ 880మంది ఈ పథకం ద్వారా 20వేలు లబ్దిదారుల బ్యాంక్ ఖాతాల్లో నగదు జమకావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

**- లబ్ధిదారుల వివరాలు...:-** జనగావ డివిజన్ వ్యాప్తంగా 469 మంది లబ్దిదారులకు గాను మొత్తం రూ.93,80,000-00. ఘనపూర్(స్టే) డివిజన్ వ్యాప్తంగా 411మంది లబ్దిదారులకు గాను మొత్తం రూ.82,20,000-00 జిల్లా వ్యాప్తంగా మొత్తం లబ్ధిదారులు 880 మంది కాగా, మొత్తం రూ.1,76,00,000-00( ఒక కోటి డెబ్బై ఆరులక్షలు)ఈ పథకంపై ప్రజలకు గ్రామ, మండల అధికారులు వివిధ కార్యక్రమాలలో భాగంగా అవగాహన కల్పిస్తున్నారని, అర్హులైన ప్రతీఒక్కరు ఈ పథకం ద్వారా లబ్ది పొందాలన్నారు.దరఖాస్తులను గ్రామ, మండలస్థాయి అధికారుల ద్వారా సంబంధిత పత్రాలతో మండలపరిషత్ కార్యాలయంలో సమర్పించాలని ఆమోదం పొందిన తర్వాత సహాయంకోసం ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్లో సమాచారం నమోదు చేయడం జరుగుతుందన్నారు.నేషనల్ సోషల్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ ద్వారా ఈ పథకానికి కేంద్రరాష్ట్రాలకు నిధులు అందిస్తోందన్నారు.ఒకేసారి రూ. 20వేలు నగదు సహాయం అందించడానికి జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్.ఎఫ్.బీఎస్) రూపొందించారని, ఈపథకాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు.ఈ చెల్లింపు కుటుంబంలోని వితంతువు లేదా అవివాహిత కుమార్తెకు చెందుతుందని, సహాయం చెల్లింపు లబ్దిదారుడి బ్యాంక్ ఖాతాకు ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (డీబీటీ) ద్వారా చేయబడుతుందన్నారు.గృహిణి(హోమ్ మేకర్)గా ఉన్న మహిళ కూడా మరణిస్తే ఈ పథకం ద్వారా సంబంధిత కుటుంబం సాయం పొందవచ్చన్నారు.

## ఇందిరమ్మ ఇంటి పునాది గుంతలో పడి బాలుడు మృతి

బయ్యారం,ఆగస్టు16,ప్రభాతవార్త:



మండలంలోని జగత్రావుపేట గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పునాది గుంతలో ప్రమాదవశాత్తు బాలుడు చక్రి(5)పడి శనివారం మృతిచెందాడు. స్థానికుల కథనం ప్రకారం వాంకుడోత్ జీవన్-సరిత దంపతుల కుమారుడు ఆడుకుంటూ ఇంటి పక్కనే ఉన్న ఇందిరమ్మ పునాది గుంతలో పడి మృతిచెందినట్లు తెలిపారు. దీంతో ఆ కుటుంబంలో విషాదచాయలు అలుముకున్నాయి. దీనిపై ఎస్సై తిరుపతిని వివరణ కోరగా బాధితురాలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.




# కాళేశ్వరం ఎస్టీ కాలనీపై పట్టింపేది..?

**-డ్రైనేజీలు లేక అస్తవ్యస్థంగా మారిన వైనం**

**-భారీ వర్షంతో ఇండ్లలోకి చేరిన వరద నీరు..**

**-వర్షాకాలం వచ్చిందంటే ఇండ్లు చెరువు కావాల్సిందే..**

**-చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**

కాళేశ్వరం, ఆగష్టు 16, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. శనివారం కాళేశ్వరం గ్రామంలో కురిసిన భారీ వర్షానికి ఎస్టీ కాలనీలో మేకల సురేష్‌కు చెందిన



ఇంట్లోకి భారీ వరద నీరు వచ్చి చేరింది. ఇల్లు చెరువును తలపిస్తుండడంతో ఎటు పాలుపోక సోషల్ మీడియాలో బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. డ్రైనేజీ లేక కాలనీలో భారీ వర్షం కురిసిందంటే గృహాలు వరద నీటిలో మునగాల్సిందే మరి. కొన్నిచోట్ల డ్రైనేజీలు నిర్మించకపోవడంతో వరద నీరు వచ్చి చేరి నీటిలో విష పురుగులు ఇళ్లలోకి వస్తుంటాయని తెలిపారు. వరద నీరు వెళ్లే వరకు ఇంటిలోనే భయపడుతూ బిక్కుబిక్కుమంటూ ఉండవలసిన పరిస్థితి తలెత్తుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలం వచ్చిందంటే వరద నీటితో గృహాలు చెరువుల్లాగా మారిపోతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు మారిన అధికారుల పనితీరు మాత్రం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా సాగుతుందని వాపోయారు. మహాదేవపూర్ ప్రధాన రహదారి నుండి హనుమాన్ దేవాలయం వరకు నూతన డ్రైనేజీ నిర్మించి వరద నీటిని గృహాల్లోకి రాకుండా డ్రైనేజీ ద్వారా బయటకి తరలించాలని కాలనీవాసులు కోరుతున్నారు. ప్రత్యేక అధికారి దృష్టి సారించి భారీ వర్షాలు కురిసిన సమయాలలో వరద నీరు గృహాల్లోకి వెళ్లకుండా గ్రామపంచాయతీ సిబ్బందితో చర్యలు చేపట్టేలా చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

## ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక

**-అధ్యక్షునిగా తోట సమ్మయ్య**

కాటారం, ఆగష్టు 16, ప్రభాతవార్త



కిసాన్ సేవా సంఘం కాటారం సబ్ డివిజన్ ఫెర్టిలైజర్స్ అండ్ ఫెస్టిసైడ్స్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నికల అధికారుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా తోట సమ్మయ్య, ప్రధాన కార్యదర్శిగా నిడిగొండ చెన్నకేశవ్, కోశాధికారిగా ఇప్పలపల్లి దేవేందర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా సంబరాతి అనిల్, నార రమేష్, సంయుక్త కార్యదర్శులుగా జాగరి రాజబాపు, పయ్యావుల నరేష్, సహ కార్యదర్శిగా పెండ్లి రత్నాకర్, ఇనుకొండ సంపత్ రెడ్డి, ప్రచార కార్యదర్శి దానం రంజిత్, ముఖ్య సలహాదారులుగా గడ్డం శంకర్ లింగం, తోడే అనిల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎం.రమేష్, టి.శరత్, వి.రాకేష్ రెడ్డి, దాసరి రాజన్న, గడ్డం శంకర్ లింగం వ్యవహరించారు. ఎన్నికల అధికారులుగా తోడె అనిల్ రెడ్డి, దాసరి రాజన్న, గడ్డం శంకర్ లింగంలు వ్యవహరించారు. ఈసందర్భంగా నియామకమైన నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ..ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు యూనియన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. యూనియన్ అభివృద్ధికి మావంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలి

**-రేగులగూడెం మాజీ సర్పంచ్‌లు వంశవర్ధన్ రావు, నవీన్ రావు, రాహుల్ రెడ్డి**

**-దేవరాంపల్లి యూత్ ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు**

కాటారం, ఆగష్టు 16, ప్రభాతవార్త



సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఒన్న వంశవర్ధన్ రావు, మాజీ సర్పంచ్ అయిలినేని నవీన్ రావు, దోమ రాహుల్ రెడ్డిలు అన్నారు. శనివారం శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని మొట్ట మొదటి సారిగా దేవరాంపల్లి యూత్ ఆధ్వర్యంలో ఉట్టి కొట్టె కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ సర్పంచ్‌లు, గ్రామస్థుల సహకరాంతో బహుమతులను అందజేసినట్లు తెలిపారు. మాజీ సర్పంచ్‌లతో పాటు ప్రముఖులు కామిడి ప్రమోద్, కొండపర్తి మురారి సహకారం చేశారు. అలాగే పిలమారి రమేష్, గ్రామ పెద్దలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు పేర్కొన్నారు. ప్రథమ బహుమతి హర్షవర్ధన్, జనగాం రాజబాబులకు బహుమతిని ఇవ్వడం జరిగిందని తెలిపారు కార్యక్రమానికి సహకరించిన యువత, గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



## గిరిజన గురుకులంలో స్పాట్ కౌన్సిలింగ్

కాటారం, ఆగష్టు 16, ప్రభాతవార్త




గిరిజన గురుకులంలో విద్యాసంవత్సరం 2025-26కి గాను స్పాట్ కౌన్సిలింగ్‌ను నిర్వహిచడం జరిగిందని ప్రిన్సిపాల్ హరిగొప్పుల రాజేందర్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గిరిజన గురుకులం పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లు రీజినటల్ కో-ఆర్డినేటర్ హరిసింగ్ ఆదేశాల మేరకు భూపాలపల్లి డిసీఓ/స్థానిక గిరిజన గురుకుల బాలు కళశాల ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్ పేర్కొన్నారు. కాటారం బాలుర పాఠశాలలో 5వ తరగతిలో, బాలికల పాఠశ్శాలలో 6, 8, 9వ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు 18న(రేపు) ఇంచర్ల ఎర్ర గట్టమ్మ వద్ద ఉన్న గురుకుల పాఠశాలలో ఆధార్ కార్డు, కులం, ఆదాయం, స్టడి సర్టిఫికెట్స్‌తో స్పాట్ కౌన్సిలింగ్‌కి ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం 1:30 వరకు హజరు కావాలని, ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న వారు అర్హులని తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్ ప్రకటనలో తెలిపారు.

## కేడిసిసి బ్యాంకు మేనేజర్ వెంకటరాజంకు ఘన సన్మానం

కాటారం, ఆగష్టు 16, ప్రభాతవార్త

ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన తాడిచర్ల కేడిసిసి బ్యాంకు మేనేజర్ దుంపల వెంకటరాజం ట్రైకార్ ఛైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా శుక్రవారం ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. కాగా శనివారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య బ్యాంకు మేనేజర్ దుంపల వెంకటరాజంని శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో కుంభం రమేష్ రెడ్డి, ఆత్మకూరి కుమార్ యాదవ్, నవీన్, నందు, అలీం పాల్గొన్నారు.



## విహెచ్‌పిఎస్ సన్నాహక సదస్సును విజయవంతం చేయాలి

కాటారం, ఆగష్టు 16, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం డివిజన్‌లో విహెచ్‌పిఎస్ డివిజన్ స్థాయి సమావేశం ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంను కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథులు ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్‌లు రుద్రారపు రామచందర్ మాదిగ, దుమ్ము వెంకటేశ్వర్లు మాదిగలు, ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు అంబాల చంద్రహౌళి మాదిగలు విచ్చేసి ఈనెల 20న మంథనిలో జరగబోయే విహెచ్‌పిఎస్ సన్నాహక సదస్సును విజయవంతం చేయడానికి కాటారం డివిజన్‌లోని మండలాలలో ఉన్న అన్ని గ్రామాలలో గ్రామ కమిటీలు వికలాంగులు, వృద్ధులు, వితంతువులు పెన్షన్ దారులు వృద్ధులకు, వితంతువులకు పెన్షన్ దారులకు 4000, వికలాంగులకు 6000రూపాయలు సాధించే దిశగా అందరూ మంథినికి విచ్చేసి సమావేశాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నోముల శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీనియర్ నాయకులు, వికలాంగుల జిల్లా ఉపాధ్యక్షులు శంకర్, చిట్యాల సమయ మాదిగ, మండల సీనియర్ నాయకులు, వికలాంగుల కాటారం మండల అధ్యక్షులు గోగు రవీందర్, మహాదేవపూర్ వికలాంగుల మండల అధ్యక్షులు సమ్మయ్య, కాటారం మండలం మహిళా అధ్యక్షురాలు దేవక్క, విహెచ్‌పిఎస్ నాయకులు శ్రీనివాస్, నాయకులు వృద్ధులు, వికలాంగులు పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు.

## గోదావరి పరివాహార ప్రాంతంలోకి ఎవరూ వెళ్లరాదు

**-మహదేవపూర్ ఎస్సై కె.పవన్ కుమార్**

మహదేవపూర్, ఆగష్టు 16, ప్రభాతవార్త

మహదేవపూర్ మండలంలోని ప్రజలు వర్షాల కారణంగా కడెం ప్రాజెక్టు వరద గేట్ల నుండి నీళ్లను వదిలినందు వలన, వర్షాల కారణంగా వరద వస్తున్నందున ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తి నీళ్ల కిందకు వదిలే అవకాశం ఉన్నందని, లక్ష్మీ (మేడిగడ్డ) బ్యారేజ్ అన్ని గేట్స్ ఎత్తి ఉండడం వలన నది పరివాహక ప్రాంతంలోకి ఏ సమయంలో నైనా వరద నీరు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కావున ఈతకు వెళ్లే వాళ్ళు, చేపలు పట్టేవారు గాని, పశువులు గాని, గొర్రెలు గాని మొదలగునవి వెళ్లకుండా చూసుకోవాలని తెలిపారు.

# ఫీటు మేరా మత్తడిపోయడంతో రాకపోకలు బంద్

**-భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచన**

ఖానాపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త

ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన పాఖాల సరస్సు గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరద నీరు వచ్చి చేరడంతో సరస్సు నిండుకుండలా మారి ఫీటు మేరా మత్తడి పోస్తూ పరవళ్లు తొక్కుతుంది. పాఖాల సరస్సు నిండు కుండలా మారి ప్రకృతి రమణీయంగా పక్షుల కిల కిల రాగాలతో చెట్ల గాలి శబ్దాలతో ఆహ్లాద వాతావరణంతో పర్యాటకును ఆకట్టుకుంటుంది. పాఖాల అందాలను వీక్షించడానికి ఆయకట్టు రైతులు పర్యటకులు అధిక సంఖ్యలో తరలివెళుతున్నారు. కాకతీయుల కాలం నాటి పాఖాల సరస్సు ప్రకృతి అందాలకు నిలయమై పర్యకులను ఆకర్షించడమే కాకుండా 33 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తుంది. పాఖాల సరస్సు క్రింద వ్యవసాయ కూలీలు రైతుల కుటుంబాలు సరస్సు నిండితే ఒక పండుగ వాతావరణం నెలకొంటుంది.



**-ఫారెస్టు వారి ఆధ్వర్యంలో సరస్సుకు సొగసులు....**

ప్రకృతి అందాలకు నిలువుటద్దంగా ఉన్నా పాఖాల సరస్సుకు ఈ అందాలతో పాటు ఫారెస్టు అధికారులు కూడా సరస్సు ప్రారంభంలో జంతువు బొమ్మల ప్రదర్శనతో కళాతోరణాన్ని ఏర్పాటు చేశారు. దీంతో పర్యటకులు పాఖాలను చూడగానే ఒక రకమైన అనుభూతి కలిగేలా ఆకట్టుకుంటుంది. దీంతో పాటు కట్టవెంబడి రాతి శిల్పాలతో జీవం ఉట్టిపడేలా వివిధ రకాల జంతువుల శిల్పాలను ఏర్పాటు చేశారు. వ్యూ పాయింట్లతో పాటు బోటింగ్ ఏర్పాటు చేయడంతో పాఖాలకు పర్యటకుల తాకిడి ఎక్కువ ఉంది. జంతు, వృక్షపక్షుల సంపదకు ఆనవాళ్లయిన పాఖాలకు రావడానికి పర్యటకులు ఎంతో ఉత్సాహాన్ని కనబరుస్తున్నారు. పర్యటకులను మంత్రముగ్ధులను చేస్తూ మరో లోకంలో విహరిస్తున్నట్లు అనుభూతి కలుగుతుందని పర్యటకులు చర్చించుకుంటున్నారు. పాఖాల సర్కారుకు ఆదాయంతో పాటు ప్రత్యక్షంగా పరోక్షంగా ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తుంది.

**-ఫీటుమేరా మత్తడితో రాకపోకలు బంద్....**

గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో పాఖాల సరస్సు 12 ఇంచులతో మత్తడి పోస్తుండటంతో నర్సంపేట నుండి కొత్తగూడకు వెళ్లే రహదారిపై నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో అటువైపు వెళ్లే వాహనాలను రాకపోకలు బంద్ చేసి ఖానాపురం మీదుగుండా పోనిస్తున్నారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సత్యశారద ప్రజలకు సూచించారు.

# చిన్నపిల్లలకు టీకాలు వేయించాలి

దుగ్గొండి, ఆగస్టు 16, ప్రభాతవార్త



చిన్నపిల్లలకు టీకాలు వేయిస్తే వ్యాధి నిరోధక శక్తి పెంపొందుతుందని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్‌రాజ్ అన్నారు. మండలంలోని తొగర్రామయ్యపల్లి గ్రామంలో శనివారం ఉపకేంద్రాన్ని టీకాల పంపిణీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన పసిపాప నుండి 16 సంవత్సరాల వరకు టీకాలు వేయించాలన్నారు. టీకాలు వేయిస్తే కోరింత దగ్గు, పోలియో, కామెర్లు రావన్నారు. చిన్నపిల్లలకు మెదడువాపు నీళ్ల విరోచనాలు రావన్నారు. గర్భిణీ స్త్రీలకు టీకాలు వేయిస్తే జన్మించే శిశువులు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి టీకాలు వేయించుకునే విధంగా చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో ఈ వర్షాకాలంలో కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో సాంబయ్య, ఏఎన్ఎం సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చూపు బిజెపివైపు

చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త



వల్లె పట్టణం అనే తేడా లేకుండా ప్రజలంతా బిజెపి వైపే ఆకర్షితుల వుతున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. స్థానిక మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. కాగా పత్తినాయక్‌తండాలో భూత్ అధ్యక్షులు బానోతు వెంకన్న ఆధ్వర్యంలో బానోతు రవీందర్, బానోతు గద్దర్ బానోతు తిరుపతి, బానోతు శ్రీనివాస్, బానోతు వినోద్, దారావత్ గణేష్‌తో పాటు మరికొంత మంది వివిధ పార్టీల నుండి బిజెపిలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ద్వారానే సుస్థిర పాలన సాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతోనే సంబంధం లేకుండానే కేంద్రం సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రధాని మోది నేతృత్వంతో కేంద్ర ప్రభుత్వం ఎంతో సమర్థవంతంగా నడుస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి అందరు సహకరించాలన్నారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకదువ్వ రంజిత్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, ప్రధాన కార్యదర్శులు మురహరి విజయ్, కీసరి సాంబరాజు, బిజెవైఎం కార్యదర్శి ఎర్ర రాజు, ఉపాధ్యక్షులు కందాల చంద్రమౌళి, భూక్య లచ్చునాయక్, సదర్‌లాల్ కాటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ స్కాలర్స్‌తో తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ సన్నాహక సమావేశం

ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీలోని ఫిజిక్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్‌లో శనివారం కాకతీయ యూనివర్సిటీ సైన్స్, ఇంజనీరింగ్, ఫార్మసీ పరిశోధక విద్యార్థుల తో ఈనెల 19 21 తేదీల్లో జరిగే తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ మల్లారెడ్డి, ప్రొఫెసర్ మల్లికార్జున్ రెడ్డి, ప్రొఫెసర్ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ నీ విజయవంతం చేయాలని పరిశోధక విద్యార్థులకు సూచించారు. దేశంలోని అనేక ప్రాంతాల నుండి సైంటిస్టులు, ప్రొఫెసర్లు, స్కాలర్స్ వస్తున్నారని, వారందరూ అనేక విషయాల మీద పరిశోధన చేసి ఈ తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ ప్రజెంటేషన్ ఇస్తారని మీ మీ సబ్జెక్టులో నిష్ణాతులైన ప్రొఫెసర్ల నుండి రీసెర్చ్ ఏ విధంగా చేయాలో నేర్చుకోవాలని అన్నారు. అదేవిధంగా తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యమై ముందుకు వెళ్లాలని అన్నారు. ఈ సమావేశం అనంతరం స్కాలర్స్ అందరూ తెలంగాణ సైన్స్ కాంగ్రెస్ జరిగే ప్రదేశం అనగా యూనివర్సిటీ ఆధ్వర్యంలో పరిసర ప్రాంతాల్లోనూ శ్రమదానం చేయడం జరిగింది. కాంపస్‌లోని వివిధ సెమినార్ హాల్ లను పరిశీలించారు ఉన్న వసతులు అను పరిశీలించారు. వివిధ కమిటీల బాధ్యులతో ఆచార్య వెంకట్రామారెడ్డి క్షేత్ర స్థాయిలో సమీక్షించారు.

## స్నేహితుని కుటుంబానికి బియ్యం పంపిణి

చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త



మండలంలోని మాధవనగర్ కాలనిలో స్నేహితుని కుటుంబానికి తోటిమిత్రులు అండగా నిలిచారు. కాలనికి చెందిన పుటికల అఖిల్ తండ్రి పుటికల నర్సయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు అఖిల్ పదో తరగతి మిత్రులు ఆయన తండ్రి మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. తమవంతు సహాయంగా వారి కుటుంబానికి 80 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కొర్ర మోహన్, శ్రీనివాస్, కిషోర్, భాస్కర్, రాజు, లెనిన్, ప్రశాంత్, రాకేష్, సురేష్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి దంచికొట్టిన వర్షం

**-పలు గ్రామాలకు నిలిచిపోయిన రాకపోకలు**

నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త



ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల ప్రవాహంతో డివిజన్ వ్యాప్తంగా చెరువులు, కుంటలు నిండలం ఒక ఎత్తు అయితే శుక్రవారం అర్ధరాత్రి నుంచి శనివారం తెల్లవారు జాము వరకు భారీ వర్షం దించి కొట్టడంతో డివిజన్‌లోని కొన్ని గ్రామాల మధ్య లోలెవల్ కాజ్వేలు ఉప్పొంగడంతో పలు గ్రామాలకు నిలిచిపోయాయి. ఖానాపురం మండలం అశోక్‌నగర్ నుంచి పాఖాలకు పోయే లోలెవల్ కాజ్వే భారీ నీటి ప్రవాహం ఉండటంతో అధికారులు రాకపోకలు నిలివేశారు. అదేవిధంగా నర్సంపేట నుంచి మాదన్నపేటకు పోయే దారిలో లోలెవల్ కాజ్వే నీటి ప్రవాహం అధికంగా పోవడంతో ప్రయాణాలు నిలిచిపోయాయి. అదేవిధంగా నర్సంపేట మండలంలోని గురిజాల గ్రామ సమీపంలో లోలెవల్ కాజ్వే ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ప్రయాణాలు కొనసాగించలేదు. అదేవిధంగా దుగ్గొండి, నల్లబెల్లి, చెన్నారావుపేట, నెక్కొండ మండలాల్లో లోలెవల్ కాజ్వేలన్ని ప్రవాహంతో నిండటంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జిల్లా కలెక్టర్ స్థానిక ఆర్డీవో పోలీస్ యంత్రాంగం తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. నర్సంపేట మండలంలోని మాదన్నపేట చెరువు మత్తడి పడి ప్రవాహ ఉధృతి పెరగడంతో నర్సంపేట పట్టణ సమీపంలోని వట్టెవాగు ఉధృతంగా ప్రవహించింది. పలు గ్రామాల్లో వరిపంటలు నీటమునిగాయి. డివిజన్‌లోని చెరువులు నీటి కుంటలు నిండుకున్నాయి. మరికొన్ని రోజులు భారీ వర్షాలు ఉన్నందున అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

# లోలెవల్ వంతెనపై వరద ఉధృతి

**-నిలిచిన వాహనాలు**

**-ప్రయాణికుల ఇబ్బందులు**

**-సందర్శించిన జిల్లా కలెక్టర్**

చెన్నారావుపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త

మండలంలో ఉన్నటువంటి నర్సంపేట-నెక్కొండ ప్రధాన రహదారి లోలెవల్ వంతెనపై వరద ఉధృతం భారీగా పెరిగింది. శుక్రవారం రాత్రి కురిసిన మోస్తారు భారీ వర్షంతో వాగులు



వంకలు పొంగి ప్రవహించాయి. ముగ్ధంపురం ఊరచెరువు వరద భారీగా రావడంతో మత్తడి నీళ్ల పొంగి ప్రవహించాయి. దీంతో ప్రధాన రహదారి పాతముగ్ధంపురం కాచిగూడ సమీపంలోని లోలెవల్ వంతెనపై నుండి వరద చేరుకుంది. ఉదయం నుండి వరద భారీగా పెరిగింది.

-నిలిచిన వాహనాలు కాగా నర్సంపేట నెక్కొండ ప్రధాన రహదారి మార్గంలో వాహనాలు నిలిచిపోయాయి. ఈ మార్గంలో ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉంటుంది. దీంతో వాహనాలు నిలిచిపోయాయి. కాగా చెన్నారావుపేట నుండి నర్సంపేటకు చేరుకునేందుకు ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. చెన్నారావుపేట నుండి లింగాపురం రంగాపురం మీదుగా గిర్నిబావి మీదుగా సుమారు 25 కిలో మీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. అష్టకష్టాలు పడి ప్రయాణికులు వెళ్లాల్సి వచ్చింది.



**-కలెక్టర్ రాక అప్రమత్తమైన అధికారులు....**

చెన్నారావుపేట మండలానికి వస్తున్న క్రమంలో జిల్లా కలెక్టర్ వాగు వద్ద నిలిచిపోయారు. దీంతో తహసీల్దార్, ఎస్ఐ, ఎంపిడివో పాతముగ్ధంపురం గ్రామ పంచాయతీ అధికార యంత్రాంగం అప్రమత్తమయ్యారు. అటువైపు వెళ్లకుండా వాహనాలను నిలిపివేశారు. పోలీసు యంత్రాంగంతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది అక్కడే ఉండి పర్యవేక్షించారు. కలెక్టర్ ఆదేశానుసారం వాహనాలను నిలిపివేశారు. అనంతరం సాయంత్రం సమయంలో వరద తగ్గడంతో తిరిగి వాహనాలు యదావిధిగా వెళ్ల సాగాయి. కాగా లోలెవల్ కాజ్వే వద్ద బ్రిడ్జి నిర్మాణం చేపట్టి కష్టాలు తీర్చాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ములుగు జిల్లాకి భారీ వర్ష సూచన

ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక.









**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త,** రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో,ములుగు సబ్‌డివిజన్లోని లోతట్టు ప్రాంతాలు,జంపన్న వాగు పరివాహక ప్రాంతాలలో నివసించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సబ్ డివిజన్ పోలీసు అధికారి రవీందర్ తెలిపారు.ప్రజలు వరద నీటి ప్రవాహం లో మునిగిన వంతెనలు, కల్వర్టులు,రహదారులపై నుంచి ప్రయాణం చేయొద్దని హెచ్చరించారు.అలాగే శిధిలావస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండకూడదన్నారు. తడిగా ఉన్న విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ఫార్మర్ల తాకరాదన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చేపల వేటకు ఎవరు వెళ్లొద్దన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని,వరద ప్రవాహాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది సూచనలు తప్పని సరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉందని, ఎక్కడ విపత్కర పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందన్నారు. ముంపు ప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యల కోసం జిల్లా విపత్తు ప్రతిస్పందన దళాలను ఏర్పాటు చేసామన్నారు. ఏదైనా అత్యవసర, అవాంఛనీయ పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు పోలీస్ సహాయం పొందేందుకు డయల్ 100 ను వినియోగించుకోవాలని తెలిపారు.ములుగు జిల్లాలో రాత్రి కురిసిన భారీ వర్షాల ప్రభావం:భారీ వర్షాల కారణంగా ములుగు సబ్‌డివిజన్లో పలు ప్రాంతాల్లో వాగులు పొంగిపొర్లి రహదారులపై వరద ప్రవాహం కొనసాగుతోంది.

**1) ములుగు పోలీస్ స్టేషన్ పరిధి :** బండారుపల్లి శివారులో రాళ్లవాగు పొంగి రహదారి మీదుగా వరద ప్రవహిస్తోంది.డైవర్షన్ రూట్: భూపాలపల్లి వైపు ప్రయాణం చేసే వారు జంగాలపల్లి మీదుగా వెళ్లాలి.

**2) వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి:** నేషనల్ హైవే నుండి లింగాపూర్ వెళ్లే రహదారిలో సుద్దవాగు పొంగి రహదారి మీదుగా ప్రవహిస్తోంది.డైవర్షన్ రూట్: లింగాపూర్ వెళ్లేవారు వెంకటాపూర్ మీదుగా ప్రయాణించాలి.

**3) పస్రా పోలీస్ స్టేషన్ పరిధి:** పస్రా నుండి మేడారం వెళ్లే మార్గంలో ప్రాజెక్ట్ నగర్ దాటిన తరువాత బాంబులమోరీ లేదా యాసంగి తోగు వద్ద రహదారి మీదుగా నీటి ప్రవాహం ఎక్కువగా ఉంది.డైవర్షన్ రూట్: మేడారం వెళ్లే వారు పస్రా – నార్లపూర్ మార్గం కాకుండా, పస్రా – తాడ్వాయి మార్గం ద్వారా ప్రయాణించాలి.

**4) తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధి:**

1.చింతల్ నుండి ఎల్బాక మధ్యలో వాగు పొంగి బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తోంది. డైవర్షన్ రూట్: ఎల్బాక, పడిగాపూర్ వెళ్లేవారు మేడారం – కొంగలమడుగు మార్గం ద్వారా వెళ్లాలి.

2. ఊరటం గ్రామం సమీపంలో తుమ్మవాగు పొంగి బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తున్నందున రాకపోకలు తాత్కాలికంగా నిషేధించబడ్డాయని ఒక ప్రకటనలో ములుగు సబ్ డివిజన్ పోలీసు అధికారి రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ములుగు వార్త

## డాక్టర్ నాగమణికి బెస్ట్ అసోసియేట్ ప్రొఫెసర్ అవార్డు.

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త



79 వ స్వాతంత్ర దినోత్సవ అవార్డ్స్ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న డాక్టర్ పోరిక నాగమణికి బెస్ట్ అసోసియేట్ అవార్డు ను మంత్రి సీతక్క , కలెక్టర్ దివాకర టీఎస్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం డాక్టర్ నాగమణి మాట్లాడుతూ ఈ అవార్డును మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ముందుందు డిగ్రీ కళాశాలలో విద్యార్థులను ఉన్నత స్థానాలకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడానికి ముందుంటానని అవార్డు నందు కోవడం నాకు ఇంకా బాధ్యత పెరిగిందన్నారు.విద్యతోపాటు విద్యార్థులకు మంచి క్రమశిక్షణ, సమాజం పట్ల వ్యవహార శైలి నేర్పిస్తానని అన్నారు. 2002 వ సంవత్సరంలో ములుగులో గాయనిగా తన తండ్రి శ్యామ్ నాయక్ కళాబృందంలో శిక్షణతో బాటు ఉన్నత చదువులు చదివి ఆయన చేస్తున్న సమాజాన్ని మేలుకొలిపే కార్యక్రమాలను చూసి ఎంతో నేర్చుకున్నానని, ప్రస్తుతం తన తండ్రి పోరిక శ్యామ్ నాయక్ సమాజ సేవకే పరిమితమై ప్రజాసేవలో నిమగ్నమయ్యారని వారికి ముందుందు మంచి గుర్తింపు రావాలన్నారు.తనకు ఈ ప్రశంస,బహుమతి రావడం తన తండ్రి చూపిన బాట,తన భర్త సహాయ సహకారములే తనను ఈ స్థాయికి తీసుకువచ్చాయని, ఉన్నతాధికారుల ప్రశంసలు పొందడం గర్వకారణంగా ఉందన్నారు.

# ఇర్ప లక్ష్మిది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే..

ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ.మహేష్

పాలకుల నిర్లక్ష్యానికి ఇంకెంత మంది బలి కావాలి.

చనిపోయిన లక్ష్మీ కుటుంబాన్ని పరామర్శించని ఎమ్మెల్యే...

వేల కోట్ల రూపాయల గిరిజన ఉప ప్రణాళిక నిధులు ఏమవుతున్నాయి...?

లక్ష్మి పురం గ్రామానికి మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన మహేష్...

బ్రిడ్జి లేక పోవడం కారణంగానే ఆదివాసీ మహిళ మరణం..

పది లక్షలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలని డిమాండ్..

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో(వెంకటాపురం) ప్రభాత వార్త,** ఇర్ప.లక్ష్మి ది ప్రభుత్వ హత్య అని ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులుకుంజ మహేష్ రాష్ట్ర ప్రభుత్వం పైన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.లక్ష్మీపురం నుండి మొట్లగూడెం, రాచపల్లి,వెంకటాపురం వెళ్లే దారిలో వాగు ఉందన్నారు.ఈ వాగుకు బ్రిడ్జి కట్టక పోవడం వల్ల వాగు దాటే క్రమంలో ఆదివాసీలు వరదలో కొట్టుకుపోయి చనిపోతున్నట్లు తెలియజేసారు. శనివారం ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు కుంజ మహేష్ లక్ష్మీపురం గ్రామాన్ని సందర్శించారు. చనిపోయిన లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ ఆదివాసీలతో మాట్లాడినారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే ఇర్ప..లక్ష్మి చనిపోయిందన్నారు.పాలకుల నిర్లక్ష్యానికి ఇంకా ఎంతమంది ఆదివాసీలు బలి కావాల్సి వస్తుందోనని ఆందోళన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలోనే వాగు దాటుతూ ఉండగా లక్ష్మి చనిపోయినందున ఆమె కుటుంబానికి ప్రభుత్వం, పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేశారు. లక్ష్మి చనిపోయి నాలుగు రోజులు అయినా స్థానిక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,ఐటీడీఏ పి.ఓ కుటుంబాన్ని పరామర్శించి అండగా నిలవక పోవడం సిగ్గు చేటన్నారు.ఆదివాసీల చావులు వీధి కుక్కల చావుల కంటే హీనంగా ఉన్నాయని మండిపడ్డారు. ఆదివాసీలు వాగులు దాటుతూ చనిపోవడం ప్రజా పాలనా లక్ష్యమా.. అని ప్రశ్నించారు. వెంకటాపురం మండలానికి ఐదు కిలోమీటర్ల దూరంలో ఉన్న లక్ష్మీపురం ఆదివాసీ గూడెం ఏరకంగాను అభివృద్ధికి నోచుకోలేదని ఆయన అన్నారు. లక్ష్మీపురం గ్రామానికి చెందిన ఇర్ప.లక్ష్మి ఆశా వర్కర్ గా పని చేస్తోందని అన్నారు. బుధవారం తన విధులు నిర్వర్తించుకొని ఇంటికి వస్తున్న క్రమంలో గ్రామానికి అనుకోని ఉన్న పాలెం వాగు దాటుతూ అదుపు తప్పి నీళ్లలో పడి పోయి చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలుపుతున్నారని ఆయన అన్నారు. కొంతమంది అధికారులు లక్ష్మి మరణాన్ని వక్రీకరిస్తున్నట్లు ఆయన ఆగ్రహం వ్యక్తం చేసారు. లక్ష్మీపురం గ్రామం చుట్టూ వాగులు ఉన్నాయని అన్నారు. రోడ్డు మార్గం కూడా లేదని అన్నారు. వర్షాకాలం వస్తే బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటున్నామని ఆదివాసీలు తమ గోడు చెప్పు కుంటున్నారని అన్నారు. ఈ గ్రామంలో ప్రాథమిక పాఠశాల లేదన్నారు. ఆదివాసీ బిడ్డలను దశాబ్దాలుగా విద్యకు దూరం చేస్తూ ఉన్నారని ప్రభుత్వం పై మండిపడ్డారు. ఏటూరునాగారం ఐటీడీఏ అధికారులు ఆదివాసీల సమస్యలను గుర్తించడంలో అలసత్వం వహిస్తూ ఉన్నారని అన్నారు. ఆదివాసీ గూడెలకు విద్య, వైద్యం, త్రాగు నీరు సాగు నీరు వంటి మౌలిక వసతులు కల్పించడంలో గిరిజనాభివృద్ధి సంస్థ విఫలం అవుతోంది విమర్శ చేశారు. కోట్ల రూపాయల జీతాలు ప్రతి నెల చెల్లిస్తూ .. ప్రాజెక్ట్ అధికారిగా ఐఎఎస్ లను పెట్టినా ప్రయోజనం శూన్యం అన్నారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు గిరిజనాభివృద్ధి శాఖ మంత్రిని కేటాయించక పోవడం సిగ్గు చేటన్నారు. ఈ ఏడాది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 12 వేల కోట్ల రూపాయలు గిరిజన సబ్ ప్లాన్ నిధులు కేటాయించి నట్లు ఆయన పేర్కొన్నారు. కేటాయింపులు తప్ప ఖర్చు పెట్టేది శూన్యం అన్నారు. స్వతంత్రం వచ్చి 79 ఏళ్ళు గడుస్తున్న ఆదివాసీ గూడెల్లో అభివృద్ధి జాడ దొరకడం అసాధ్యం అన్నారు. ప్రభుత్వానికి ఆదివాసీల పట్ల ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఏళ్ల తరబడి లక్ష్మి పురం గ్రామ ఆదివాసీ బిడ్డలు విద్యకు దూరం అవ్వడానికి కారణం ప్రభుత్వం ఐటీడీఏ అధికారులే కారణం అన్నారు. ప్రజా పాలన.. బంగారు తెలంగాణ.. అభివృద్ధి చెందుతోంది ఇండియా.. అని పాలకులు ఇచ్చే నినాదాలు ఈ దేశ మూలవాసులు అయిన ఆదివాసీలకు వర్తించవు అని పేర్కొన్నారు. కార్యక్రమంలో కంతి శంకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు..



## వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపల వేట నిషేధం.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** వరద ప్రభావిత ప్రాంతాల్లో మత్స్యకారులు ఎవరు కూడా చేపల వేటకు వెల్లకుడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారని జిల్లా మత్స్యశాఖ అధికారి టి.సల్మాన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా మత్స్యకారులు ఎవరు జలా శయాలు, చెరువులు, కుంటలు, వాగులలో చేపల వేటకు, ఈతకు వెళ్లొద్దని సూచిం చారు. సంఘం పరిది లోని ఉన్న చెరువులు మత్తడి పోయుచున్నపుడు మత్తడి పోయు ప్రాంతములో ఎటువంటి సిమెంటు దిమ్మెలు, ఇనుప జాలీలు, కర్రలు,వలలు మత్స్య సహకార సంఘ అధ్యక్షులు, సంఘ సభ్యులకు పెట్టకూడదన్నారు. ఒకవేళ ఏదైనా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం వారు, మత్స్య కారులు గానీ అతి క్రమించినచో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొబడునని హెచ్చరించారు.

# మండలంలో భారీ వర్షం..





**లోతట్టు ప్రాంతాలు జలమయం**

**మత్తడి పోస్తున్న లక్నవరం చెరువు**

**ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు.**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలో శనివారం 12 గంటల నుంచి తెల్లవారి ఐదు గంటల సమయం నుంచి ఎడతెరిపేలేకుండా కురుస్తున్న వర్షంతో ప్రాంతాలు జలమయ మయ్యాయి. పసర 163 వ జాతీయ రహదారి పై భారీగా వరద నీరు రహదారిపై నిలిచి పోయింది. జాతీయ రహదారి కాంట్రాక్టర్ నిర్లక్ష్య పనుల వలన ఇండ్లలోకి తెల్లవారి సమయమున వరద నీరు చేరింది. అలాగే అభిదేయ కాలనీ అభ్యుదయ కాలనీ సమీపంలో మోరీలు చిన్నవి వేయడంతో, వరద నీరు సెంట్రల్ లైటింగ్ కోసం ఏర్పాటు చేసిన భారీగా జాతీయ రహదారిపై ఇరువైపులా రోడ్డుమీద భారీగా నిలిచిపోయింది. జాతీయ రహదారిపై వచ్చిపోయే వాహనాలు గంటల తరబడి నిలిచిపోయాయి. మండలంలో వాగులు వంకలు నిండుకుండలాగా నిండి పొంగి పొర్లినాయి. శనివారం రాత్రి నుండి కురుస్తున్న వర్షానికి మండలంలోని ఉన్న గుండ్ల వాగు,దయ్యాల వాగు చిన్న చిన్న కుంటలు నిండు కుండలాగా మారి అలుగు పోయడం మొదలుపెట్టినాయి. మండలంలో ఉన్న ఏకైక పెద్ద చెరువు అయినటువంటి లక్నవరం సరస్సు శనివారం ఉదయం (32 )ఫీట్ల (6 )ఇంచుల నీరు చెరువులోకి వచ్చింది. సాయంత్రం సమయానికి లక్నవరం చెరువు 33 ఫీట్ల ఆరించులతో సామర్థం కలిగి ఉన్నది. చెరువులోకి భారీగా వరద రావడంతో లక్నవరం చెరువు సాయంత్రం ఐదు గంటల సమయానికి అలుగు పోస్తుందని ఐబీఐ అధికారులు తెలిపారు. లక్నవరం చెరువు అలుగు వస్తుందని, ప్రజలు ఎవరు అలుగువైపు గాని దయ్యాలవాగు వైపు గాని ఎవరు వెళ్ళకూడదు అని ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.పసర నుండి నార్లాపూర్ మీదుగా మేడారం వెళ్లే రహదారి మీద ప్రాజెక్టర్ నగర్ గ్రామం వద్ద వరద ఉద్రిక్త ఎక్కువగా ఉండడం వలన పోలీస్ శాఖ వారు ముందస్తుగా రహదారి మీద రాకపోకలు లేకుండా ప్రజలను,మేడారానికి వెళ్లే భక్తులను ఆ రహదారి మీ వెళ్లకుండా భారీకేడ్లు పెట్టి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఎస్సై అచ్చ కమలాకర్ వారి సారిద్యంలో ప్రజలను అప్రమత్తం చేసినారు. గోవిందరావుపేట ఎంపీడీవో మమత మరియు ఎమ్మార్వో సృజన్ కొ ం వ రా ల్ మండలంలోని గ్రామాలు ముంపు ప్రదేశాలను సందర్శించుకుంట ముంపు గ్రామాలలో నివసిస్తున్న ప్రజలను ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా వారిని అప్రమత్తం చేసినారు. పసర గ్రామంలో ముంపు ప్రదేశాలను సందర్శిస్తూ గ్రామ కార్యదర్శి రఘు వారి సిబ్బంది ఆధ్వర్యంలో నీరు ఆగిన ప్రదేశాలను సందర్శిస్తూ నీరు వెళ్లడానికి కాల్వలను జెసిబి తో తీపిస్తూ నీరు ఉన్న ప్రదేశాలలో నీటిని లేకుండా కార్యదర్శి రఘు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.మండలంలో ముంచెత్తిన వరదల వల్ల వంట పొలాలు కొంతమేర దెబ్బతినే అవకాశం ఉందని అది ఎంతవరకు అనేది అధికారులు అంచనా వేస్తేనే తెలుస్తుందని రైతులు అంటున్నారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షం శనివారం కూడా అలాగే ఉంటే లోతట్టు గ్రామాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తమై అధికారులు సూచించిన ప్రదేశాలకు వెళ్లి ఉండాలని వరద ముంపును ఎప్పటికప్పుడు అంచనా వేసుకుంటూ ఉండాలని అధికారులు మండల ప్రజలకు సూచించారు.

# ఏటూర్‌నాగారం వార్త

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 16:*



మండల కేంద్రంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగేశ్వరరావు శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి శ్రీకృష్ణుడి విగ్రహానికి పంచా మృతాలతో భక్తజన సమూహం నడుమ అభిషేకాలను నిర్వ హించారు. అనంతరం హరేరామ హరేకృష్ణ, మరియు రామనామముకు ఉన్న విశిష్టతను, శ్రీకృష్ణ జన్మ చరిత్రను, ఇస్కాన్ మండల ఇన్‌చార్జ్ కృష్ణదాస్ భక్తులకు వివరించారు, హరే రామ హరే కృష్ణ నామస్మరంతో ఆలయం మారుమోగింది.సీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు అనంతరంరామాలయం కమిటీ ఆధ్వర్యంలో ఉట్టికొట్టె కార్యక్రమాన్ని,సంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలను ఆలయ కమిటీచైర్మన్ అలువాల శ్రీనివాస్, మాజీ చైర్మన్ పోగుల లక్ష్మ నారాయణలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువకులు ఉత్సాహంగా పాల్గొని ఉట్టిని కొట్టారు. చిన్నారులు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులను గెల్చుకోగాఆలయ కమిటీ వారు విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో , కత్తెర శ్రీను, దీనభాందవస్వామి, వేణుగోపాల్ లాహోటి, చిత్తబోత్తుల సదానందం, ఎగ్గడి జగదీష్, గాడె ప్రవీణ్, కోట శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ బిల్ కలెక్టర్ అవార్డు అందుకున్న వెంకయ్య

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం ఆగస్టు 16:*



ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ బిల్ కలెక్టర్ సర్వ వెంకయ్య ఉత్తమ బిల్ కలెక్టర్ అవార్డును అందుకున్నారు.ములుగు జిల్లా కేంద్రం లోని తంగేడు మైదానంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ అవార్డుల పంపిణీలో భాగంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క )చేతుల మీదుగా ఉత్తమ బిల్ కలెక్టర్ అవార్డు ప్రశంసా పత్రాన్ని శుక్రవారం వెంకయ్య అందుకున్నారు.ఈ సందర్భంగా వెంకయ్య మాట్లాడుతూ ఈ అవార్డు తమను మరింత బాధ్యతను పెంచిందని ,తన ఎంపికకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియ జేశారు .

## పసర సెయింట్ మేరీస్ స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**సెయింట్ మేరిస్ కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర సెయింట్ మేరీస్ స్కూల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు రాధా గోపికలు తదితర వేషధారణ లలో అలంకరించారు. ఉటి కొట్టే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పసర గ్రామంలోని సెయింట్ మేరీస్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వేసిన బాలకృష్ణుడు, గోపికలు, రాధా, రుక్మిణి, సత్యభామ, యశోద వంటి సంస్కృతిక కార్య క్రమాలలో భాగంగా విద్యార్థులు వేసిన వేషధారణలు అల రించాయి. ప్రధానోపాధ్యాయులు స్టీఫెన్ రెడ్డి మాట్లాడుతూ, చిలిపి కృష్ణుడికి గోపికలతో ఉన్న అనుబంధం, శ్రీకృష్ణుడి జన్మ రహస్యం గురించి వివరించారు. అలాగే స్కూల్ ఆవరణంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ప్రతి ఏటా జరిపిస్తామని, విద్యార్థులతో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని జరిపించి అనంతరం అందులో గెలిచిన వారికి బహుమతి ప్రధానం కూడా చేస్తామని ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, ఎంతో ఉత్సాహంగా పాల్గొంటారు అని అన్నారు.సాంస్కృతిక కార్యక్రమాలలో,నాట్య ప్రదర్శనలలో, క్రీడలు, వినోదాలలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగాపాల్గొన్నారు అని అలా పాల్గొన్న వారికి మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులు కూడా అందజేశామని ప్రతిఏటా స్కూల్ యందు జరిగే క్రీడలు,సాంస్కృతి కార్యక్రమాలలోబాల,బాలికలు చురుకుగా ప్రదర్శనలు ఇస్తుంటారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,ఉపాధ్యాయురాలు, విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ములుగు జిల్లాను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**ములుగు అంటేనే ఒక స్వచ్ఛమైన గాలి స్వచ్ఛమైన ప్రదేశం**

**జంగాలపల్లి రామప్ప జంక్షన్ వద్ద 69 లక్షల నిధులతో అభివృద్ధి సుందరీకరణ**

**పనులను ప్రారంభించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క**



**ములుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త :** ములుగు మండలం జంగాలపల్లి రామప్ప జంక్షన్ వద్ద 69 లక్షల నిధులతో అభివృద్ధి పనులు, సుందరీకరణ పనులను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రారంభించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రానున్న మేడారం మహాజాతరకు రూ.135 కోట్ల తో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని పర్యాటక అభివృద్ధి లో భాగంగా 6 కోట్లతో పలు జంక్షన్ లో సింబల్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని 5 కోట్ల రూపాయలతో మేడారం జంపన్న వాగు పై సుందరీకరణ పనులు పూర్తి చేయడం జరుగుతుంది అని ఇలా పర్యాటకులను ఆకట్టుకునేలా అన్ని విధాలుగా అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ,గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు మరియు పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, ప్రజా ప్రతినిధులు, మండల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్కావెంజర్ల మండల కమిటీ ఎన్నిక



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తెలంగాణ జిల్లా పరిషత్ పాఠశాలల స్కావెంజర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు యనమల్ల ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో మండల అధ్యక్షుడుగా జనగాం రమేష్, ఉపాధ్యాక్షులు బండారి సాయి, ప్రధాన కార్యదర్శి బోడ్డు మానస లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ.. ప్రతి పాఠశాలలో పని చేస్తున్న స్కావెంజర్లకు రికార్డులో పేరు నమోదు చేసి రిజిస్టర్ పెట్టాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, విద్యార్థుల సంఖ్యకు కాకుండా సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, త్వరలో 24వ తేదిన కరీంనగర్ వేదికగా 33 జిల్లాల నుంచి అధ్యక్షులుగా కమిటీలు వేసుకోవడం జరుగుతుందని ములుగు జిల్లా నుంచి అధ్యక్షులు హాజరుకావాలని అన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తకు పలువురి పరామర్శన



**ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** జెడి మల్లంపల్లి మండలం లోని మంచినీళ్ళపల్లి గ్రామంలోని పార్టీ క్రియాశీల సభ్యుడు మోత్కూరి రాజ్ కుమార్ ఆరోగ్య పరిస్థితి బాగా లేనందున వారిని పరామర్శించి వారికి ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోలెపు శ్రీనివాస్, టౌన్ ప్రెసిడెంట్ చీదర సంతోష్, మాజీ ఎంపిటిసి మావర్ల ప్రభాకర్ , జిల్లా యూత్ అధికార ప్రతినిధి రేణికుంట్ల సురేష్, కట్ల గణపతి, జిల్లా యూత్ వింగ్ చోటు మొహమ్మద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే స్వాతంత్రం

ఆగస్టు 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:ఎందరో మహనీయుల త్యాగాల ఫలితాలతోనే మన దేశానికి స్వతంత్ర సిద్ధించిందని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి విజయభాను అన్నారు. శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో పాల్గొని మాట్లాడుతూ మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు తదితర ఎంతోమంది దేశభక్తులు మహనీయుల త్యాగాల ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్షి ్మ పథకం అమలు తీరును, పథకం అమలు చేస్తున్న డ్రైవర్ కండక్టర్ లను ప్రశంసించారు. రాఖీ పండుగ రోజున అత్యధికంగా ఒక్క రోజునే 5 లక్షల 67 వేల మంది ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారని అన్నారు. సాధారణంగా ప్రతిరోజు మూడు లక్షల మంది ప్రయాణం చేస్తారని, కానీ రాఖీ పండుగ ఒక్కరోజే అదనంగా రెండు లక్షల అరవై ఏడు వేల మంది ప్రయాణించి ఆర్టీసీ ఆదరించారని అన్నారు. అలాగే రాఖీ పండుగ రోజు వరంగల్ రీజియన్ మొత్తంగా ఆదాయం కూడా మూడు కోట్ల 80 లక్షల రూపాయలు ఆదాయం వచ్చిందని అన్నారు. ఒక్కరోజు బస్సు నడిస్తే సంస్థకు మినిమం 20 వేల ఆదాయం వస్తుందని అన్నారు.. మొట్ట మొదటి సారిగా మెకానిక్లను కూడా ట్రాఫిక్ డ్యూటీ లలో వాడుకోవడం జరిగిందని అన్నారు. వారు కూడా ఉత్సాహంగా పాల్గొని విధులు నిర్వహించారని కొనియాడారు. ఈ సందర్భంగా రీజియన్ లోని అత్యధిక ప్రతిభ కనబరిచిన డ్రైవర్, కండక్టర్, మెకానిక్, మరియు సూపర్వైజర్లకు మొత్తం రీజియన్ నుండి సుమారు 90 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ డిస్పెన్సరీ డాక్టర్ నాగబండి కీర్తి మంచి దేశభక్తి గేయం పాడి అందరినీ ఆకట్టుకొని అందరిలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( ఆపరేషన్ ) కేశరాజు భాను కిరణ్, ఏవో భూక్య రవీందర్, డిప్యూటీ ఈ ఈ ఆంజనేయులు, హనుమకొండ డిస్పెన్సరీ డాక్టర్ నాగబండి కీర్తి, పివో సెక్షన్ అసిస్టెంట్ మేనేజర్ వీరన్న, ఏవో సెక్షన్ సూపరింటెంట్ సురేందర్, ఆర్ఎం పిఏ రమేష్, ఆర్టీసీ బిసి వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ చీఫ్ అడ్వైజర్ ఎం ఎస్ రావు, కార్యదర్శి సాంబయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు శ్రీను, జాయింట్ సెక్రెటరీ ఎన్. శ్రీనాథ్, ఎస్సీ, ఎస్టీ, వెల్ఫేర్ అసోసియేషన్ రీజినల్ కార్యదర్శి కొత్త నాగయ్య, రాష్ట డిప్యూటీ జనరల్ సెక్రెటరీ శేఖర్, రీజినల్ చీఫ్ అడ్వైజర్ ఎల్లయ్య, కరీంనగర్ జోనల్ కన్వీనర్ గడ్డం తిరుపతి, రాష్ట నాయకులు తోట శ్రీనివాస్, బట్టు స్వామి, సెక్యూరిటీ ఎస్ ఎస్ ఐ సతీష్, హెడ్ కానిస్టేబుల్ బాసాని రవి, సాంబయ్య లతోపాటు రీజనల్ మేనేజర్ కార్యాలయ సిబ్బంది, ఏవో కార్యాలయ సిబ్బంది, పీఓ కార్యాలయ సిబ్బంది, ఆర్ ఎం కార్యాలయ సిబ్బంది, సూపర్వైజర్లు, 9 డిపో నుండి అవార్డు పొందిన గ్రహీతలు, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానికులు, క్లీనర్లు పాల్గొన్నారు.



## పరుగు పందెం విజేత ప్రభుదేవ్ ను సన్మానించిన వ్యాయామ ఉపాధ్యాయులు

ధర్మసాగర్ ఆగస్టు 16 (ప్రభాతవార్త):



హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో తేదీ 27,28 తేదీలలో జరిగిన జిల్లా స్థాయి 600 మీటర్,60 మీటర్ల రన్నింగ్ పరుగుపందెంలో గంగారపు ప్రభుదేవ్ మొదటి స్థానం సాధించారు. ఈనెల 4వ తేదీన నిర్వహించిన సౌత్ జోన్ తెలంగాణ స్టేట్ మీట్ లో 16 విభాగంలో 1000 మీటర్స్ రిలే పరుగు పందెంలో ప్రభుదేవ్ తన జట్టు,రక్షణు, సందీప్,రోహిత్, మొదటి స్థానం సాధించారు. ప్రభుదేవ్ ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ ఉద్యమకారుడు గంగారపు శ్రీనివాస్ ప్రశాంత దంపతుల కుమారుడు ప్రభుదేవ్ చిన్నప్పటినుండే తల్లిదండ్రుల పట్ల భయభక్తులు కలిగి తండ్రి నాయకత్వ లక్షణాలను శిరసావహిస్తూ జట్టు సారధ్యంలో ముందు నిలిచారు. తల్లి ప్రేమానురాగాలను తన స్నేహితుల బంధువుల గ్రామస్తుల ఆశీర్వాదాలు పొందుతూ రాణిస్తున్నారు. తను సెయింట్ గాబ్రియల్ స్కూల్ లో పదవ తరగతి చదువుతూ విద్యపట్ల క్రీడల పట్ల మక్కువకలిగి ఉపాధ్యాయులతో గౌరవంగా ప్రతిభాపాటాలు నేర్చుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన వ్యాయమ ఉపాధ్యాయులు నక్క హరిబాబు పోలుమారి ప్రఫుల్ల కుమార్ నక్క రాజు కొట్టె భానుచందర్ మర్రిపల్లి ప్రవీణ్ కుమార్ కొట్టె వేణు గ్రామస్తుల ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వార్ మాట్లాడుతూ త్వరలో జరగబోయే జాతీయస్థాయి పరుగు పందెంలో కూడా ప్రథమ స్థానంలో గెలుపొందాలని శాలువాతో ఘనంగా సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నక్క సందీప్ పుట్ట ప్రశాంత్ పుట్ట ప్రణయ్ నక్క పవన్ సధిరం అజాద్ పులిపాక రాజు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత జర్నలిస్టు సంతోష్ ను దుర్భాషలాడిన శ్రీధర్ రెడ్డినీ అరెస్ట్ చేయాలి

ఆగస్టు 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:సీనియర్ జర్నలిస్టు కంకణాల సంతోష్ ను అగ్రకుల అహంకారంతో దుర్భాషలాడిన తుమ్మ శ్రీధర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని మాల మహానాడు జాతీయ కార్యదర్శి బండి అశోక్ డిమాండ్ చేశారు. శనివారం హన్మకొండ లోని అమరావతి కాన్ఫరెన్స్ హాల్ లో మాలమహానాడు అత్యవసర సమావేశం పనికల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు జాతీయ కార్యదర్శి బండి అశోక్ మాట్లాడుతూసీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) రాష్ట కార్యవర్గ సభ్యులు, విప్లవ, సామాజిక ఉద్యమ నాయకుడైన కంకణాల సంతోష్ ఎదుగుదలను ఓర్వలేని, మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు తుమ్మ శ్రీధర్ రెడ్డి అగ్రకుల దుర అహంకారంతో సంతోష్ పై ఒక వాట్సప్ సమూహంలో దుర్భాషలాడుతూ పోస్టులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శ్రీధర్ రెడ్డిపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయినప్పటికి పోలీసులు అరెస్టు చేయకపోవడం శోచనీయం అన్నారు.



శ్రీధర్ రెడ్డి గతంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా ఉన్న సమయంలో జర్నలిస్టుల సొమ్మును అక్రమమార్గంలో కాజేశారనే ఆరోపణలతో ప్రస్తుతం ఉన్న ప్రెస్ క్లబ్ కమిటీ పోలీస్ కమిషనర్ కు పిర్యాదు చేసిందని, శ్రీధర్ రెడ్డిపై ఇట్టి విషయంపై కేసు కూడా నమోదు అయ్యిందన్నారు. జర్నలిస్టు నాయకుడి పేరుతో ప్రెస్ క్లబ్ సాక్షి గా జర్నలిస్టుల సొమ్మును మింగిన జర్నలిస్టుల ద్రోహి తుమ్మ శ్రీధర్ రెడ్డి అని ఆరోపించారు. ఇలాంటి నేర ప్రవృత్తి కలిగిన శ్రీధర్ రెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్టవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పిటిసి ఓరం సమ్మయ్య, గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షుడు అంకేశ్వరుడు రామచంద్రరావు, కొరివి అనిల్, నూనె రాములు, పోతుల కొమ్మాలు, సురాసి విక్రం కుమార్, మల్లం రాజ్ కుమార్, పాడుగుల నరసయ్య, వంగేటి రాజమోళి తదితరులు

## ట్రాఫిక్ కి అంతరాయం కలిగించవద్దు

ఆగస్టు 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



: శనివారం హనుమకొండ బస్టాండ్ సర్కిల్లో ప్రధాన రహదారిపై ఉండే ప్రైవేట్ వెహికల్స్ ఓనర్స్ మరియు డ్రైవర్లను హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ స్టేషన్ పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. రద్దీ సమయంలో ట్రాఫిక్ కి ఎటువంటి అంతరాయం కలగకుండా చూసుకోవాలని, ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. తమ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగిన వెంటనే హనుమకొండ పోలీస్ వారికి, లేదా 100 కి డయల్ చేసి తెలియజేయాలని కోరారు.

## పేకాటరాయుళ్ల అరెస్ట్

ధర్మసాగర్ ఆగస్టు 16 (ప్రభాతవార్త):

శనివారం ధర్మసాగర్ మండలంలో ని మలక్ పల్లి గ్రామ శివారులో కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం మేరకు మలక్పల్లి గ్రామ శివారులో ధర్మసాగర్ సబ్ ఇన్స్పెక్టర్ జానీ పాషా ఈ నరసింహారావు రైడ్ చేయగా పేకాట ఆడుతున్న 8 మందివ్యక్తులను పట్టుకున్నారు. పేకాట ఆడుతున్న వారిలో నుండి ముగ్గురు వ్యక్తులు పారిపోగా 5 గురు వ్యక్తు లను పట్టుకొని వారి వద్ద నుండి ప్లేయింగ్ కార్డ్స్ నగదు 11,170 రూపాయలు 4 ద్విచక్ర వాహనాలు మొబైల్స్ 4 స్వాధీనం చేసుకొని 8 మంది వ్యక్తులపై కేసు నమోదు చేశారు. పట్టుబన వ్యక్తులు మానుపాటి వెంకన్న తండ్రి సారయ్య మానుపాటి సంపత్ తండ్రి రాజు మానుపాటి రాజశేఖర్ తండ్రి సారయ్య కొలిపాక నాగరాజు తండ్రి చంద్రయ్య మడ్డి మధు తండ్రి కుమారస్వామి మలకపల్లి గ్రామస్తులుకాగా. పేకాట ఆడుతూ పారిపోయిన వ్యక్తులు నాతి చందు తండ్రి కిషన్ కనపర్తి గ్రామం ఇలాసారపు హరిప్రసాద్ కనపర్తి గ్రామం మానుపాటి హరి తండ్రి రాజు ములకపల్లి గ్రామం ఉన్నారు. పేకాట ఆడుతున్న వారిని పట్టుకోవడంలో ధర్మసాగర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది బిక్షపతి, కరుణాకర్, రాఘవేందర్, కుమారస్వామి పాల్గొన్నారు.



## సైబర్ క్రైమ్ ముప్పులు సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి అవగాహన కల్గి ఉండాలి

ఆగస్టు 16, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్




:నేరాల నివారణలో, నేరస్తుల గుర్తింపులో సీసీ కెమెరాలు ముఖ్యమైన పాత్ర పో షిస్తాయ ని, ప్రతి షాప్, కాలనీలో అపార్ట్మెంట్, వీధి మలుపుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చ సీసీ కెమెరాలు 24..7 మూడవ కంటి గా పనిచేస్తాయని హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ తెలిపారు. హనుమకొండ ఐదవ డివిజన్ కొత్తూరు జెండా సమీపంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల అవగాహన సదస్సులో హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్ మాట్లాడుతూవిద్యార్థులు, యువత మాదక ద్రవ్యాల నుండి దూరంగా ఉండాలని, డ్రగ్స్ వాడకం ఆరోగ్యాన్ని, భవిష్యత్తును నాశనం చేస్తుందని, తల్లిదండ్రులు వారి పిల్లలతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ గమనిస్తూ ఉండాలని కోరారు. ఆన్లైన్ మోసాలు, బ్యాంక్ ఓటిపి యూపీఐ ఫ్రాడ్లు, ఫేస్బుక్ / ఇన్స్టాగ్రామ్ హ్యాకింగ్ వంటి ముప్పులపై జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారుఎవరితోనూ బ్యాంక్ పాస్వర్డ్, ఓటిపి పర్సనల్ డేటా పంచుకోవద్దని, సైబర్ మోసం జరిగితే వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని తెలిపారు. మనమంతా కలిసికట్టుగా ముందుకు వచ్చి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, డ్రగ్స్ కి దూరంగా ఉండి సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉంటే మన సమాజం మరింత సురక్షి తం అవుతుందని తెలిపారు. ఇటి కార్యక్రమంలో స్థానిక డివిజన్ పోలీస్ ఆఫీసర్ ఏఎస్ఐ రఘునారెడ్డి, ఎస్సై పరశురాములు, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యాలయం లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఆగస్టు 16, ప్రభాత వార్త, హన్మకొండ టౌన్ :

శ్రీ కృష్ణ జన్మాష్టమి కార్యక్రమాన్ని బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ సతీమణి రేవతి భాస్కర్, పిల్లలు కృష్ణవ్ భాస్కర్, కృషిక భాస్కర్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిన్నారులు ఉట్టికొట్టారు. కార్యక్రమం లో కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు ఖలీల్, నాయీమ్ జుబేర్, రామ్మూర్తి, చాగంటి రమేష్, ఫాజిల్, సర్దార్, యాకుబ్, దేవమ్మ, సారిక, పావని, రవి, మూటిక రాజు, విద్యార్థి నాయకులు భైరపాక ప్రశాంత్, పబ్బోజు శ్రీకాంత్ చారి, సందీప్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# ఇంకా క్లారిటీ రానీ పంచాయతీ ఎన్నికలు

## ఎప్పుడు ఎన్నికలు వచ్చినా సిద్ధమే అంటున్న యువత

## కద్దర్ చొక్కాల ను దులుపుతున్న పార్టీ నాయకులు

ప్రభాత వార్త ఎల్కతుర్తి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ ఎన్నికలను ఏప్పుడు నిర్వహించిన సిద్ధమే అంటున్న యువత తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు సాధారణంగా ఐదేళ్లకు ఒకసారి జరగడం గమనర్వం గత ఎన్నికలు 2019 జనవరిలో జరగాల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల ఎన్నికలను రాష్ట్ర ప్రభుత్వం వాయిదా వేస్తూ ఇటు బీసీ రిజర్వేషన్ ఎస్సీ రిజర్వేషన్ జనరల్ సంబంధించిన విషయాలపై ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఆవేశమైందని చెప్పవచ్చు 2023 సెప్టెంబర్ 30లోగా పూర్తి చేయాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి సాంకేతాలు చేయగా బీసీ రిజర్వేషన్ల ప్రక్రియ ఉండడంవల్ల కొంత జాప్యం జరిగినట్లు రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టుకు నివేదిక పంపారు అలాగే పంచాయతీ ఎన్నికల్లో జాప్యం కావడంతో సర్పంచుల పదవీకాలం ఎంపీటీసీల పదవీకాలం జెడ్పిటిసిల పదవి కాలం ముగియడంతో గ్రామ పంచాయతీ లకు ప్రత్యేక అధికారులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది అదేవిధంగా మండల వ్యవస్థలో కూడా ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి కోసం ప్రత్యేక అధికారులు ఏర్పాటు చేసి సమస్యలు దరిచేరకుండా ప్రత్యేక అధికారులు మరియు గ్రామ సెక్రెటరీ ఆధ్వర్యంలో పనిచేస్తూ చిన్నచిన్న కార్యక్రమాలు ముందుండి పనులు చేసినప్పటికీ కొంతవరకు పనిచేస్తున్నప్పటికీ అంతంత మాత్రమే గ్రామాలకు వస్తున్న ప్రత్యేక అధికారులు ..పత్తాలేని ప్రత్యేక అధికారులు. 2024 జనవరిలో జరగాల్సిన పంచాయతీ ఎన్నికలకు బిసి రేషన్ రిజర్వేషన్ల ద్వారా క్లారిటీ వచ్చేంతవరకు ఆపాల్సిందేనని రాష్ట్ర మంత్రివర్గం తెలిపినప్పటికీ కొంత జాప్యం జరుగుతుందని తెలపడంతో ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేయడం వల్ల గ్రామానికి ప్రత్యేక అధికారులు రావడంలేదని అభివృద్ధి కుంటుపడుతుందని ప్రత్యేక అధికారులు అంటే ఎవరో నాకు తెలువది అనే విధంగా గ్రామ ప్రజలు తెలిపినప్పటికీ గ్రామంలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశానికి ఏర్పాటు చేయడానికి గ్రామ సమస్యలు ఉన్నప్పటికీ గ్రామ సభల ద్వారా తెలుపాలనే ఉద్దేశంతో ప్రజలు ఉన్నప్పటికీ ప్రత్యేక అధికారులు లేక గ్రామసభలు లేక పంచాయతీలో అంతంతమాత్రాన గ్రామసభలు ఏర్పాటు చేసి తూతూ మంత్రంగా ఏర్పాటు చేస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు గ్రామ సెక్రెటరీల అభివృద్ధి వైపు తెలుపగా గ్రామపంచాయతీ సంబంధించిన ఆదాయం నిల్ అన్నడ బాధాకరమని ప్రజలు ఆరోపిస్తున్నారు... పంచాయతీ ఎన్నికలకు ఎప్పుడైనా సిద్ధమే.. గ్రామాలలో ఎన్నికలకు యువత ఉత్సాహం చూపుతున్నట్లు ఎంపీటీసీ సర్పంచ్ జెడ్పిటిసి లకు సంబంధించిన ఎన్నికలకు మేమే సిద్ధమంటూ యువత ఉత్సాహం చూపుతున్నట్లు కనబడుతుంది. కొంతమంది సీనియర్ నాయకులు జెండాలు పట్టుకొని కద్దరు చుక్కలను దులుపుతూ మరి రాజకీయం చేస్తూ వచ్చే ఎన్నికల్లో పోటీలకు సిద్ధపడుతూ బిజెపి కాంగ్రెస్ టిఆర్ఎస్ సీపీఐ లాంటి పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేసుకొని డిన్నర్ లు పార్టీలు చేసుకొని ఖద్దరు చో క్కలతో రోడ్లపై తిరుగుతూ కనిపిస్తున్నారు. ఇప్పటినుండే ఓటర్లను మభ్యపెడుతూ కనిపించడం విశేషం

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## -మోరంచ వాగు ఉధృతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



మొరంచపల్లి వాగు ఉధృతిని ఇరిగేషన్ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..వాగు ఉధృతి దృష్ట్యా ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు తక్షణమే స్పందించి రక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఎగువ భాగం నుండి ఎంత వరద వచ్చే అవకాశం ఉందన్న వివరాలు ఈ ఈ ప్రసాదు ను అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని వరద పరిస్థితిని ముందుగా అంచనా వేసి ప్రజలను ముందస్తు అప్రమత్తం చేయాలని సూచించారు. వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లాకు ఆదివారం వరకు రెడ్ అలెర్ట్ జారీ చేసిన నేపథ్యంలో యంత్రాంగం, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిబ్బంది కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి రక్షణ చర్యలు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. భారీ వర్షాలు దృష్ట్యా ప్రజల, పశువుల ప్రాణరక్షణలో తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముంపు ప్రాంతాలను గుర్తించి ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర సేవలకు ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో 24 గంటలు పనిచేసే విధంగా ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబర్ కు కాల్ చేయాలని సూచించారు. 90306 32608 ద్వారా వచ్చిన ఫిర్యాదులకు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పశువులను మేతకు బయటికి పంపకుండా ఇంటి పట్టునే ఎత్తైన ప్రదేశంలో ఉంచాలని తెలిపారు. రహదారులపై నీళ్లు చేరిన ప్రాంతాల్లో ప్రజలు ప్రయాణాలు చేయకుండా పటిష్ట నియంత్రణ చేయాలని తెలిపారు. కొంతమంది అత్యుత్సాహంతో ఎవరైనా దాటే ప్రయత్నం చేసే అవకాశం ఉన్నందున రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్ సిబ్బంది పటిష్ట పర్యవేక్షణలో బారికేడ్లు ఏర్పాటు చేసి రవాణా నియంత్రణకు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఈఈ ప్రసాద్, డిఈ వరుణ్, ఏఈ షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన డి.ఎస్.పి

భూపాలపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త



భూపాలపల్లి డి.ఎస్.పి సంపత్ రావు భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ,వంద పడకల ఆసుపత్రిని సందర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి పోలీస్ ఔట్ పోస్ట్ ని మరియు సెక్యూరిటీ సిబ్బందిని పరిశీలించి, ఎల్లవేళలా ఆసుపత్రిలో ప్రధాన ద్వారం వద్ద ఉండే ఐసీయూలో అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పిల్లల వార్డులోకి మరియు ఇతర వార్డులోకి వర్షపు నీరు వచ్చిన విషయమై సంబంధిత ఏ ఈ రవి కిరణ్ తో మాట్లాడినారు. మూడవ అంతస్తు నిర్మాణంలో ఉన్నందున ఎటువంటి ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ అదే విధంగా వర్షపు నీరు మెట్ల గుండా హాస్పిటల్ లోనికి రాకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి తో పాటు భూపాలపల్లి పట్టణ సిఐ నరేష్ కుమార్, భూపాలపల్లి ఎస్సై సాంబమూర్తి పాల్గొన్నారు.




## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

హన్మకొండ టౌన్,16 ఆగస్టు , ప్రభాత వార్త



శనివారం కృష్ణాష్టమి పర్వదినం పురస్కరించుకుని గ్రేటర్ వరంగల్ 31వ డివిజన్ పరిధిలోని న్యూ శాయంపేట యాదవ యూత్ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు హాజరయ్యారు. కృష్ణాష్టమి వేడుకల్లో స్థానిక విద్యాసంస్థల విద్యార్థులు, శిశు మందిర్ , గ్రీన్ ఫీల్డ్ , కేతన్ ప్రైమ్ స్కూల్ పిల్లలు హాజరై కృష్ణుని వేషధారణతో జన్మస్థల వేడుకలు ఘనంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో ఉట్టి కొట్టడం అనంతరం జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 31 డివిజన్ ప్రజలు మరియు యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## భద్రకాళి ఆలయానికి బస్సు సౌకర్యం ప్రారంభం

వరంగల్ బ్యూరో, 16 ఆగస్టు, ప్రభాతవార్త

వరంగల్ నగరంలో ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు సౌకర్యం ప్రారంభించారు. వరంగల్ పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మరియు మంత్రి కొండా సరేఖ ఆదేశముల మేరకు భద్రకాళీ అమ్మవారి దర్శనమునకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం వరంగల్ రైల్వే స్టేషన్ నుండి వయా భద్రకాళీ దేవస్థానం మీదుగా కాజీపేట రైల్వే స్టేషన్ వరకు టి.ఎస్.ఆర్.టి.సి బస్సు నడుపుటకు నిర్ణయించి కొత్త బస్సు ను శనివారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బత్తిని శ్రీనివాసరావు, కార్పోరేటర్ దేవరకొండ విజయలక్ష్మి ్ర సురేందర్, దేవాలయ చైర్మన్ డా॥ బి. శివసుబ్రహ్మణ్యం, ధర్మకర్తలు తొనుపునూరి వీరన్న, గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, గాండ్ల స్రవంతి, మోతుకూరి మయూరిరామేశ్వర్రావు, ఒరుగంటి పూర్ణచందర్, బింగి సతీష్, కార్యనిర్వహణాధికారి రామల సునీత, భద్రకాళి శేషు, పర్యవేక్షకులు అద్దంకి విజయ్ దేవాలయ అర్చకులు మరియు సిబ్బంది, ఆర్.టి.సి హనుమకొండ డిపో మేనేజరు ధరమ్ సింగ్, శ్రీనివాస్ తదితరులున్నారు.



# వైభవోపేతంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

- అలరించిన చిన్నారుల

వేషధారణలు, నృత్యాలు

**జనగామ కల్చరల్, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

విశ్వహిందూ పరిషత్ షష్ఠ్యాబ్ది స్థాపన దివస్ పురస్కరించుకొని జనగామ జిల్లా విభాగ్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో అత్యంత వైభవోపేతంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి, స్థాపన





దివస్ వేడుకలు నిర్వహించారు. చిన్నారులతో రాధాకృష్ణుల వేషధారణ పోటీలు నిర్వహించారు. ఎనభై మంది చిన్నారులు రాధకృష్ణుల వేషధారణలో పలువురు చిన్నారులు భగవద్గీత శ్లోకాలు, పాటలు, కీర్తనలు, కథలతో అలరించారు. శోభాయమానంగా పండగవాతావరణంలో చిన్నారులందరూ కలిసి నృత్యాలు చేశారు. ప్రదర్శనలో ఆకర్షణీయంగా నిలిచిన పలువురు విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. తొమ్మిది నెలల నుండి ఏడాదిలోపు పిల్లలు సైతం బాలకృష్ణుడిగా బుడిబుడి అడుగులతో ముగ్ధులను చేశారు. చిన్నారులు, యువతీ యువకులు ఉట్టి కొట్టి ఆనందకేళిలో పాల్గొని తమని తాము శ్రీకృష్ణుడి తన్మయత్వంతో మైమరచిపోయారు. అనంతరం దేవాలయ కమిటీ సభ్యులు ప్రసాద వితరణ చేపట్టారు. ఈ సందర్భంగా మోహనకృష్ణ భార్గవ మాట్లాడుతూ కృష్ణుడు జగద్గురువుగా మహత్తర గీతోపదేశం చేసి, మానవాళికి ధర్మసూత్రాలను బోధించారని, దుష్ట శిక్షణ శిష్ట రక్షణ, ధర్మసంస్థాపన కోసం అవతరించిన నారాయణుడు మహాభారతాన్ని నడిపించాడని, కృష్ణుడి ఆరాధన మాత్రమే కాదు ఆయన చూపిన ధర్మమార్గంలో యువత నడవాలని, ధర్మ రక్షణ కోసం ముందు నిలవాలని అన్నారు. కృష్ణుడి జీవితమే ఆదర్శంగా పిల్లలు తప్పకుండా ప్రతీ రోజు భగవద్గీత పఠించాలని కోరారు. బాల్యంనుండి కృష్ణుడు చూపిన లీలలు, చేసిన రాక్షస సంహారాలు, కృష్ణ లీలలుగా నేటికి కీర్తింపబడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో చిన్నారులు, తల్లిదండ్రులు, దేవాలయ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్, మాతృమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**తరిగొప్పుల, ఆగస్టు 16 ప్రభాతవార్త :**



తరిగొప్పులమండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామానికి చెందిన మంచినీళ్ల స్రవంతి భర్త సురేష్‌లకు 47వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరిగౌడ్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు సిఎం రేవంత్‌రెడ్డి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు జొన్నగోని నరసింహులు గౌడ్, మాజీ సర్పంచ్ అమీర్‌శెట్టి వీరేందర్, గోరంతల వీరన్న, అంకంఆనందం, రాజుయాదవ్, బైరి నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ పోలీస్ ఉద్యోగి అవార్డు అందుకున్న ఎ.అఖిల

**బచ్చన్నపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త:**

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బచ్చన్నపేట మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎ.అఖిల ఉత్తమ అవార్డు అందుకున్నారు. జనగామ జిల్లా కేంద్రంలో 79స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ వీఫ్ బీర్ల ఐలయ్య, కలెక్టర్ రిజ్వాన్ భాష వారి చేతుల మీదుగా కానిస్టేబుల్ ఎ.అఖిల ప్రజలకు ఉత్తమ సేవలందించినందుకు, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రత పర్యవేక్షణలో ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు ఉత్తమ పోలీస్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ ఎ.అఖిలను నర్మెట సిఐ అబ్బయ్య, బచ్చన్నపేట ఎస్ఐ హమీద్, మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అభినందించారు.



## ఉత్తమ ప్రశంస అవార్డు గ్రహీతలు వీరే

**బచ్చన్నపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త:**



బచ్చన్నపేట మండలంలో పలుశాఖల్లోనూ విధులునిర్వహిస్తున్న అధికారులకు 79వ స్వాతంత్రదినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ఉత్తమ అవార్డులను ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా చేతుల మీదుగా అందుకున్నారు. అవార్డులు తీసుకున్న వారిలో రెవిన్యూ శాఖలోనూ డిప్యూటీ తహసీల్దార్ శంకర్, ఏఎస్ఐం నాగరాజులు అవార్డులు దక్కించుకున్నారు. మండలప్రజా పరిషత్ కార్యాలయంలోనూ సూపరింటెండెంట్ శ్రీనాథ్‌రెడ్డి, ఏపీఒ కృష్ణ, పంచాయతీ కార్యదర్శులు రూపా చైతన్య, రాజశేఖర్, మండల ఆరోగ్యశాఖలోను స్టాఫ్ నర్స్ శ్వేత, ఏఎన్ఎం ప్రసన్న, హెల్త్ సూపర్వైజర్ జిలానీ, హెడ్‌నర్స్ కె.లక్ష్మీ, ఆరోగ్య మిత్ర లక్ష్మారెడ్డి, మండల పరిధి విద్యాశాఖలోనూ పోచన్నపేట హెచ్ఎం యూసఫ్, కట్కూర్ నరసారావు, నక్క వాని గూడెం అనీల్, ఇటుకాలపల్లి వెంకటేశ్వర్లుతోపాటు పలుశాఖలోని పలువురు అధికారులకు జిల్లా అధికారుల చేతుల మీదుగా స్వాతంత్ర దినోత్సవ ఉత్తమ ప్రశంస అవార్డులను అందుకున్నారు.

## కోల భానుచందర్‌కు ఉత్తమ పోలీస్ ఉద్యోగి అవార్డు

**బచ్చన్నపేట, ఆగస్టు 16 ప్రభాతవార్త :**



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన బచ్చన్నపేట మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కోల భానుచందర్ ఉత్తమ అవార్డు అందుకున్నారు. జనగామ జిల్లాకేంద్రంలో 79స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని ప్రభుత్వ వీప్ బీర్ల ఐలయ్య, కలెక్టర్ రిజ్వాన్ భాష చేతుల మీదుగా కానిస్టేబుల్ కోల భానుచందర్ ప్రజలకు ఉత్తమ సేవలందించినందుకు, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతిభద్రత పర్యవేక్షణలో ఉత్తమ ప్రతిభను కనబరిచినందుకు ఉత్తమ పోలీస్ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ కోల భానుచందర్‌ను నర్మెట సిఐ అబ్బయ్య, బచ్చన్నపేట ఎస్ఐ హమీద్, మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు అభినందించారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**నర్మెట, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని శనివారం నర్మెట మండల ప్రజలు ఆలయాలలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు చిన్ని కృష్ణుడికి ఇష్టమైన పాలు, వెన్నతో నైవేద్యాలు సమర్పించి చిన్నారులను ప్రత్యేక వేషధారణతో కోలాటాలు వేయించారు. అనంతరం పెద్దలు వారితో కలిసి నృత్యాలు చేసి పాటలు పాడి భక్తిని చాటుకున్నారు. మండలకేంద్రంలోని సాయిబాబా మందిర ప్రాంగణంలో వేణుగోపాలస్వామికి సాయంకాలం ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాదాలు పంపిణీ చేశారు. భక్తులు పాల్గొన్నారు.



# జిల్లాకేంద్రంలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**జనగామ టౌన్, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

జనగామ జిల్లా శ్రీ కృష్ణాష్టమి వేడుకల కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలలో శ్రీకృష్ణుడి రథోత్సవంను జనగామ బస్టాండ్ చౌరస్తా నుండి నెహ్రూపార్క్ వరకు సాగింది. ఇందులో ఒగ్గు కళాకారుల నృత్యాలు, మహిళల కోలాటాలతో, బాణాసంచా ధ్వనులతో, అత్యంత భక్తి శ్రద్దలతో సాగింది. తర్వాత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వేదపండితుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణుడికి పూజలు నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడి, గోపికల వేషాధారనతో అలరించారు. కూచిపూడి నృత్యంతో ఆకట్టుకున్నారు. తర్వాత చిన్నారులచే



ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొనగా ఆయన ఆధ్వర్యంలో పులిహోర, స్వీట్స్ ఏర్పాటు చేసి అందచేశారు. అనంతరం చిన్నారులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలకమిటీ ముఖ్య నాయకులు కానుగంటి ముత్తయ్య యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు బనుక సిద్దిరాజ్ యాదవ్, మాజీ ఏఎంసీ చైర్మన్ బల్దే సిద్దిలింగం, తోటకూరి పాండు కృష్ణ, సాధం రాజయ్య, మారబోయిన పాండు, సింగారి ప్రశాంత్, బోడ నరేందర్, సంపత్, సురిగెల బిక్షపతి, మారబోయిన ప్రకాశ్, శ్రీనివాస్, రవి, సాదంమధు, సతీష్, ప్రభాకర్, రాజు, రవి యాదవ్, లింగయ్య, రాజేష్, రమేష్ కులసంఘాల నాయకులు, శ్రీకృష్ణుడు భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల దృష్ట్యా అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త



వచ్చే రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు.శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత శాఖల అధికారులతో కలసి నర్సంపేట డివిజన్లోని ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ పాకాల చెరువు నుండి వచ్చే వరద నీటి లో లెవల్ కాజ్ వే ను, నల్లబెల్లి మండలంలోని లేంకాలపెల్లి గ్రామం వద్ద కాజ్ వే, నర్సంపేట నుండి చెన్నారావుపేట వెళ్లే రహాదారిలో ముగ్దుంపుర వద్ద, నర్సంపేట లోని మాదన్నపేట వద్ద కాజ్ వేలను పరిశీలించారు. కాజ్ వే ల వద్ద ఏర్పాటుచేసిన బారికేడ్లను పరిశీలించి సమర్థ నిర్వహణకు అధికారులకు పలు సూచనలు చేశారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వాతావరణ శాఖ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించి రెడ్ అలర్ట్ గా మారే సూచనలు ఉన్నాయని తెలిపిన నేపథ్యంలో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. భారీ వర్షాలపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులలో నీటిమట్టం ఎప్పటికప్పుడు గమనిస్తూ అవసరమైన మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లో భారీ వర్షాలపై టామ్ టామ్ చేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. చెరువులలో, లో లెవెల్ కాజ్వే లపై వరద మీరు ప్రవహిస్తున్నందున ప్రజలకు వెళ్లడానికి అనుమతించవద్దని, చెరువులలో ప్రజలను, చేపలు పట్టే వారిని రైతులను, పశు కాపరులను సందర్శకులను అనుమతించవద్దని అన్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉన్నారని, విపత్కర పరిస్థితి ఎదురైతే ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు జిల్లాలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, కాలువల్ని దాటే ప్రయత్నం చేయకుండా హెచ్చరిక బోర్డులు, పోలీసుల నిఘా ఉంచుతూ ప్రజలకు తగు సూచనలు చేయాలన్నారు.జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి , జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి,ఆర్డిఓ ఉమారాణి డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు , జిల్లా పంచాయతీ అధికారి కల్పన, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీసు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## శాంతి వనం లో కలిమి కాయలు

నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త





వర్షాకాలంలో కాసే కలిమి కాయలు ఈసారి శాంతి వనం లో విరగ కాసాయి.వీటిని కలిమి కాయలు,వాక్రాయలు, కరొండ అనే పేర్లతో పిలుస్తారని వన ప్రేమి గోకా రామస్వామి అన్నారు.వీటిని రోటి పచ్చడి గానే కాక నిలువ పచ్చడి కూడా చేస్తారని తెలిపారు. కిలో 50 రూపాయలున్న టమాట బదులు ఐదు, ఆరు కాయలు పప్పు లో వేసుకుంటే ఆ రుచే వేరని అన్నారు. ఇందులో "సి" విటమిన్ పుష్కలంగా ఆరోగ్య ప్రదాయిని గా ఉపయోగ పడుతుందని గోకా రామస్వామి అన్నారు.వ్యవసాయదారులు ఈ మొక్కలను జీవ కంచెగా చేను చుట్టు వేస్తారని, వీటికి ఉన్న మూడు ఇంచుల ముల్లుల వలన పాములు కూడా చొరబడవని గోకా అన్నారు. శాంతి వనం కొరకు తేవడం జరిగిందని, నేడు విరగ బూసిన కాత తో శాంతి వనానికి అందం తెచ్చాయని గోకా రామస్వామి తెలియజేశారు.

## పాఖాల మత్తడి వద్ద పూజలు నిర్వహించిన పెద్ది

ఖానాపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త



పాఖాల సరస్సు గత రెండు రోజుల నుండి మత్తడి పోస్తుండటంతో పాఖాల మత్తడి వద్ద నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మత్తడి వద్ద, కట్ట మైసమ్మ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఆయకట్టు రైతులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. కాకతీయుల కాలం నాటి చెరువులను మిషన్ కాకతీయ పథకంలో భాగంగా చెరువులకు పూర్వ వైభవం తీసుకొచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. కేసిఆర్ ఆశీర్వాదంతోనే పాకాలకు గోదావరి జలాలు తీసుకొచ్చి ఆయకట్టు రైతులకు రెండు పంటలకు శాశ్వత సాగునీటిని అందించే విధంగా చేశామని వర్షాభావ పరిస్థితులు ఎలా ఉన్నా కూడా రెండు పంటలకు నీరందేలా చేయడం నా అదృష్టంగా భావిస్తున్నామని అన్నారు. ఆయకట్టు రైతులందరు సు:ఖసంతోషాలతో ఉండాలని ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, మాజీ ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్, బండి ప్రవీణ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకటరామ్‌నర్సయ్యతో పాటు కౌన్సిలర్లు ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు మాజీ సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిక

ఖానాపురం, ఆగస్టు 16, ప్రభాతవార్త



ఖానాపురం మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన పలువురు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ కమారుద్దీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి శనివారం చేరారు. వారిని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షులు నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబులు కాంగ్రెస్ పార్టీ కండువగప్పి స్వాగతించారు. ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం,నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి చేపడుతున్న పలు సంక్షేమ పథకాలకు ఆకర్షితులై టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలోకి చేరినట్లు వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో ఆబోతు రవికుమార్,ఎద్దు మహేందర్, సూర నరేష్ , ఒర్సు కృష్ణ, రాజబోయిన వెంకటేశ్వర్లు, తేజావత్ ఉమేష్,శివరాత్రి కుమార్ తేజవతు మీట్యాలు ఉన్నారు. మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ముస్తఫా, మండల ప్రధాన కార్యదర్శి లాలు సాహెబ్, బుధరావుపేట గ్రామ పార్టీ అధ్యక్షులు లింగిడి వెంకటేశ్వర్లు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు చెడిపాక ఉపేందర్ మాజీ కోఆప్షన్ సభ్యులు మహిపాషా,నాయకులు పసునూరి వెంకన్న, శివరాత్రి ఎల్ల స్వామి,జాటోతు పూల్యా, మంచ అశోక్, షేక్ కరీం పాషా, షేక్ యాకు పాషా, బొంత గంగయ్య, బొంత అశోక్, పోలు శ్రీను, బోదాసు ఉపేందర్,మంచబాలరాజు,బొంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిలభారత ఐక్య రైతు సంఘం మహాసభ ను జయప్రదం చేయాలి

**-ఎ.ఐ.యు.కె.ఎస్. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి**

నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఆగస్టు 25, 26 తేదీలలో జరుగు అఖిలభారత ఐక్య రైతు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని ఎ.ఐ.యు.కె.ఎస్. వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి పిలుపునిచ్చారు. శనివారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం ఎ.ఐ.యు.కె.ఎస్. వరంగల్ జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. అనంతరం రాష్ట్ర మహాసభ ను విజయవంతం చేయాలని కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూరి మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వాలు రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరక్ష్య్లం వహిస్తున్నాయన్నారు.రైతులు పండించే పంటలకు సరిపడా యూరియా ఇతర ఎరువులు సకాలంలో అందించకుండా నిరక్ష్య్లం వహిస్తున్నారని తెలిపారు.రైతు ప్రయోజనాలను, సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా రైతాంగమంతా సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి, భవిష్యత్ ఉద్యమ కార్యచరణ కోసం ఆగస్టు 25, 26 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఎ.ఐ.యు.కె.ఎస్) తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభను నిర్వహిస్తున్నామని, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చిఈ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షులు అర్షం సుధాకర్, ఉపాధ్యక్షులు మైదం పాణి, సహాయ కార్యదర్శి గట్టికొప్పుల రవి, కోశాధికారి ధార లింగన్న, జిల్లా కమిటీ సభ్యులు బాబురావు పాల్గొన్నారు.



# జానపద జాతరను విజయవంతంచేయండి

నర్సంపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త



ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారులు, ప్రజలందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని వరంగల్ శంకర్ సారంగపాణిల యాదిలో జరిగే జానపద జాతరను జయప్రదం చేయాలని ప్రోగ్రాం ఆర్గనైజర్ తాళ్ల సునీల్ అన్నారు. వరంగల్ శంకర్ సారంగపాణిల యాధిలో తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మరియు అందరిటీవీ ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీనా కాళోజి కళాక్షేత్రంలో జరిగే జానపద జాతర వాల్ పోస్టర్ ను నర్సంపేట డివిజన్ కేంద్రంలో ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రోగ్రాం ఆర్గనైజర్ తాళ్ల సునీల్ మాట్లాడుతూ జానపదానికి జవసత్తువలు నింపి ప్రపంచవ్యాప్తం చేసిన,జానపదానికి రెండు కండ్ల లాంటి వారు వరంగల్ శంకరన్న సారంగపాణిలు అని అన్నారు.శ్రమను మరిచేందుకు జన గొంతు నుండి పుట్టుకొచ్చిన జానపదం సినీ ప్రపంచాన్ని సైతం ఆశ్చర్యానికి గురిచేసిన సంగతి ఆనాడు శంకర్ సారంగపాణిలు ఆలపించిన గేయాలే నిదర్శనం అని అన్నారు.నేడు కాసుల కక్కుర్తి కోసం జానపదం పేరుతో డీజే పాటలను పేరడి పాటలను జానపదాలు అని జనం గుండె గొంతు నుండి వచ్చిన జానపదాలను అపయాస్యం చేస్తున్నారని వాపోయారు. జానపదాలకు పుట్టినిల్లు అయిన ఓరుగల్లు ఉమ్మడి జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో వరంగల్ శంకర్ సారంగపాణిల వారసత్వాన్ని కొనసాగించడం కోసం వారు ఆలపించిన నాటి జానపద పాటలు నేటి తరానికి అందించడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారులందరూ మరియు ప్రజలందరూ అత్యధిక సంఖ్యలో పాల్గొని వరంగల్ శంకర్ సారంగపాణిల యాదిలో జరిగే జానపద జాతరను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ప్రకృతి కవి యోచన పడిదం రాజేందర్, గాదెపాక బాబు, నెల్లుట్ల సుమన్, బరిగెల రవీందర్, భాస్కర్, మోనిక, రాధిక, సుమలత, లలిత తదితరులు పాల్గొన్నారు.

# గీతా పారిశ్రామిక సంఘం భూమిని కబ్జా చేసిన వారిపై చర్య తీసుకోవాలి

**రేగొండ మండలం కనిపర్తి గౌడ కులస్తులుస్థలాన్ని పరిశీలించిన కోర్టు అడ్వకేట్ కమిషనర్ విష్ణు**



**రేగొండ ఆగస్టు 16 ప్రభాతవార్త :**

గీత పారిశ్రామిక సహకార సంఘం భూమిని కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కనుపర్తి గౌడ కులస్తులు కోరుతున్నారు. మండలంలోని కనిపర్తి గ్రామానికి చెందిన 200 కుటుంబాలు సహకార సంఘాన్ని ఏర్పాటు చేసుకొని 18 ఎకరాల 30 గుంటల భూమిని కొనుగోలు చేసినట్లు ఆ సంఘం అధ్యక్షులు ముత్యాల తిరుపతి గౌడ్ తెలిపారు. కాగా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గౌడ కులస్తుల భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నించగా భూపాలపల్లి జిల్లా కోర్టులో దాఖలు చేసినట్లు తెలిపారు. సోమవారం జిల్లా కోర్ట్ జడ్జి ప్రత్యేక కమిషన్ ఏర్పాటుచేసి అడ్వకేట్ విష్ణు పంపించగా శనివారం ఆయన కనపర్తి గ్రామానికి చేరుకొని గౌడ కులస్తుల స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గౌడ కులస్తులు మాట్లాడుతూ తాళ్ళ ఎక్కి కళ్ళు అమ్ముకొని జీవనోపాధి గడుపుతుంటే కొందరు వ్యక్తులు తమ భూమిని కాజేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు 30 ఏళ్ల క్రితం భూమిని కొనుగోలు చేసి తాటి చెట్లు పెంచుకుందామని తెలిపారు. వృత్తిపై ఆధారపడి జీవించే మమ్మల్ని ఇబ్బందులకు గురిచేసి మా భూమిని కాజాయాలని చూస్తున్న వారిపై వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన చర్యలు చేపడతామని అన్నారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రభుత్వం, అధికారులు మాకు సహకరించి మా భూమిని కబ్జా చేయకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గీతా పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షులు శ్రీపతి స్వామి గౌడ్, గౌడ కులస్తులు భద్రయ్య, శ్రీహరి, రవి, రఘుపతి, అర్జున్, రమేష్, నారాయణ, స్వామి, భాస్కర్, శ్రీధర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా మధుసూదన్‌రెడ్డి

**భూపాలపల్లి, ఆగస్టు16, ప్రభాతవార్త**



బీజేపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా సామల మధుసూదన్‌రెడ్డిని నియమిస్తూ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు పట్టణ అధ్యక్షులుగా కొనసాగిన మధుసూదన్‌రెడ్డిని ఇటీవల ప్రకటించిన జిల్లా కమిటీలో ఉపాధ్యక్షులుగా నియమించారు. తన నియామకంకు సహకరించిన జిల్లా అధ్యక్షులు నిషిదర్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తీరెడ్డి సత్యపాల్‌రెడ్డి, ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తామని వెల్లడించారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా దాసరి తిరుపతి రెడ్డి

**రేగొండ,ప్రభాతవార్త ఆగస్టు 16 :**



బిజెపి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షుడిగా దాసరి తిరుపతిరెడ్డి ని నియమించినట్లు బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతల నిశీధర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని రాయపల్లి గ్రామానికి చెందిన తిరుపతి రెడ్డి ని రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఆదేశాల మేరకు నియామకం చేసినట్లు నిషిధ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దాసరి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ 1988లో విద్యార్థి దశ నుంచే ఏబీవీపీ, బిజెపి లో పనిచేస్తూ వచ్చానని తెలిపారు. 1991లో అయోధ్య సమస్యలపై కేసులు ఎదుర్కొన్నానని అన్నారు. వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా కూడా పనిచేశానని, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా సేవలందించినట్లు తెలిపారు. మండలంలో పలసార్లు మండల అధ్యక్షునిగా నియామకమై పార్టీ అభివృద్ధి కోసం అహర్నిహాలు కృషి చేస్తున్నానని తెలిపారు. నన్ను గుర్తించి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి, నాయకులు సత్యపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశీదర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగపురి రాజమౌళి గౌడ్, నాయకులు వెన్నంపల్లి పాపయ్య, చదువు రామచంద్రారెడ్డి, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నె మొగిలి, పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కులసాని తిరుపతిరావు, తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## కన్నుల పండుగగా శ్రీ వేంకటేశ్వర స్వామి ద్వితీయ వార్సికోత్సవ వేడుకలు

**భూపాలపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త**



భూపాలపల్లి మంజూరు నగర్ నందు వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ద్వితీయ వార్షికోత్సవ మరియు పవిత్రోత్సవ కార్యక్రమాలను టిటిడి వేద పండితులు భావనారాయణ చార్యుల బృందం చేత ఘనంగా ప్రారంబించడం జరిగింది. మూలవిరాట్ కి పంచామృతాభిషేకం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని ఆలయ ధర్మకర్త గంద్ర వెంకట రమణా రెడ్డి, జ్యోతి మరియు ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జెన్కో సి ఈ ప్రకాష్ భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తి సాధించి, ఉత్పత్తి ఖర్చును తగ్గించాలి

**భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి.**

**భూపాలపల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త**



సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తునటువంటి మల్టీ డిపార్ట్మెంటల్ అవగాహన సమావేశాలలో భాగంగా కేటీకే 6వ భూగర్భ గని నందు శనివారం రోజున నిర్వహించిన అవగాహణ సమావేశంలో భూపాలపల్లి ఏరియా జిఎం ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అధిగమించడానికి, పని గంటలు పెంచుతూ సవాల్ యంత్రాలను, నడపాలని భద్రతతో కూడిన ఉత్పత్తిని సాధించాలని అన్నారు. ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందని, కావున ఎవరి స్థాయిలో వారు సాధ్యమైనంత వరకు వ్యయాన్ని తగ్గించుకోవాలని కోరారు. అంతే కాకుండా నాణ్యత ప్రమాణాలు తప్పనిసరిగా పాటిస్తూ, అంకిత భావంతో పని చేయాలని అన్నారు. భద్రత పట్ల అశ్రద్ధ వహించకుండా అధికారులు, సూపర్వైజర్లు సంబంధిత ఉద్యోగులకు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి ఉద్యోగి సక్రమంగా పని చేస్తూ వ్యక్తిగతంగా అభివృద్ధి చెందుతూ, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. ఏ ఇతర ప్రభుత్వ సంస్థలో లేని విధంగా సింగరేణి సంస్థలో ఉద్యోగుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఉద్యోగులు గైర్ హాజరు తగ్గించాలని విధులకు రాని ఉద్యోగులను ఉద్యోగులను సంస్థ లో నుంచి తొలగించే ప్రక్రియ కొనసాగుతుందని కావున ఎలాంటి వారినైనా సంస్థ ఉపేక్షి ంచబోదని తెలిపారు . మహిళా ఉద్యోగులకు కూడా కొత్తగా కేటీకే 5 ఇంక్లైన్ భూగర్భ గనిలో ఒక డిస్ట్రిక్ట్ అతి త్వరలోనే మహిళల ఉద్యోగులకు కేటాయిస్తున్నామని, మహిళలు, బొగ్గు ఉత్పత్తిలో తోడ్పాటు అందించాలని జిఎం సూచించారు . కావున ఉద్యోగులందరూ సమిష్టిగా కృషి చేసి ఏరియాను ముందుకు తీసుకుపోవాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం. కవీంద్ర, ఎ జీఎం ఐ.ఈ. డి . జోతి, ఎ జీఎం ఈ!! ఎం మాల ఎర్రన్న, డీజీఎం క్వాలిటీ కృష్ణ ప్రసాద్, ఏరియా పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి, డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ నరేష్ , సీఎంఓఐ ప్రెసిడెంట్ నజీర్, కేటీకే 6ఇంక్లైన్ మేనేజర్ సంపత్, సంక్షేమ అధికారినీ దీపా పొద్దార్, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి, మోట పలుకుల రమేష్, ఐ ఎన్ టి యు సి బ్రాంచ్ సెక్రెటరీ బొడ్డు అశోక్ తదితరులు

## తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులుగా హరీష్‌రెడ్డి

**భూపాలపల్లి, ఆగస్టు16, ప్రభాతవార్త**



తెలంగాణ జాగృతి జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా మాడ హరీష్‌రెడ్డిని నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఉత్తర్వులు జారీ చేశారు. రెండవ సారి జిల్లా అధ్యక్షులుగా నియమించటం పట్ల మాడ హరీష్‌రెడ్డి హర్షం వ్యక్తం చేయటంతో పాటు తనను నియమించినందుకు కల్వకుంట్ల కవితకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులుగా రెండవ సారి మాడ హరీష్‌రెడ్డి నియమించటం పట్ల పలువురు నాయకులు హర్షం ప్రకటించారు.

## జిల్లా మీడియా కన్వీనర్‌గా ఊరటి మునేందర్

**భూపాలపల్లి, ఆగస్టు16, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా బీజేపీ మీడియా కన్వీనర్‌గా ఊరటి మునేందర్‌ను నియమించారు. బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్‌రావు ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్‌రెడ్డి ఈ నియామకంను అధికారికంగా నియమించారు. ఈ సందర్భంగా ఊరటి మునేందర్ మాట్లాడుతూ బీజేపీ భావజాలాన్ని, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయటం కోసం, పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయటం కోసం పని చేస్తామని వెల్లడించారు. తన నియామంకు సహకరించిన పార్టీ అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తీరెడ్డి సత్యపాల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, కన్నం యుగదీశ్వర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## సైడు కాల్వలు లేక కాలనీ వాసుల ఇబ్బందులు

**భూపాలపల్లి, ఆగస్టు16, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని మంజూర్‌నగర్ పరిధిలోని వెంకటేశ్వర కాలనీలో సైడు కాల్వలు లేక కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో పలు నిర్మాణాలకు మాత్రమే అనుమతి ఇచ్చిన మున్సిపాలిటి సైడు కాల్వలు నిర్మించలేదు. దీంతో ఇండ్లకు చెందిన నీరు, వర్షాలతో వచ్చిన నీరు నిర్మాణాల మద్యలో నిలిచి దుర్గందం వెదజల్లుతుంది. దీంతో కాలనీ వాసులు రోగాల బారిన పడుతున్నారు. మున్సిపాలిటి పాలక వర్గం స్పందించి కాలనీలో సైడు కాల్వలు నిర్మాణం చేపట్టాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



# తాటివనంలా మానుకోట

**-ఘనంగా సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ**

**-భారీ బైక్‌ర్యాలీ.. సభ సక్సెస్**



**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో సర్ధార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ సందర్భంగా గౌడన్నలతో శనివారం మానుకోట తాటివనంలా మారింది. స్థానిక ఫాతిమా హైస్కూల్ నుండి కురవి గేట్ విగ్రహావిష్కరణ స్థలం వరకు భారీ బైక్ ర్యాలీతో ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళినాయక్, గౌడసంఘం అగ్రనేతలు, ఆయా గ్రామాల గౌడన్నలు భారీ బైక్ ర్యాలీతో విగ్రహావిష్కరణ స్థలానికి చేరుకున్నారు. ప్రజాప్రతినిధులు అందరు సర్థార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సర్వాయి పాపన్న వరంగల్ ముద్దుబిడ్డ, తెలంగాణ వీరుడని కొనియాడారు. 17వ శతాబ్ధానికి చెందిన సర్వాయి పాపన్న సామాన్య ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడన్నారు. మొఘలుల అరాచకాలకు వ్యతిరేకంగా గళమెత్తి బలమైన రాయల రాజ్యం స్థాపించాడన్నారు. మొగల్ సామ్రాజ్యాన్ని ఎదుర్కొన్న మొదటి స్వతంత్ర్య భారతీయ నాయకునిగా చరిత్రలో నిలిచారన్నారు. ప్రజల్లో ధైర్యం నూరిపోసి ప్రజాస్వామ్య విలువలను నిలబెట్టేందుకు నిరంతరం శ్రమించాడన్నారు. దొరల దోపిడికి వ్యతిరేకంగా ప్రజల కోసం రాజ్యాన్ని సృష్టించాలని ఆ దిశగా పోరాటాలను నిర్వహించారన్నారు. గౌడ కులస్థులు పోరాట పటిమను చూపిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని మానుకోట నియోజకవర్గం గౌడ కులస్థులందరూ ఏకమై పోరాట యెధుడు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వద్దిరాజు రవిచందర్, మాజీ ఎంపి కవిత, డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, మాజి మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, విజయ్‌సారథి, గౌడసంఘం రాష్ట్ర నాయకులు, ఆయా సంఘాల నాయకులు, విగ్రహ కమిటీ బాధ్యులు, గౌడకులస్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## మార్కెట్ సెక్యూరిటి గార్డులకు కనీస వేతనం ఇవ్వాలి

**మహబూబాబాద్ అగ్రికల్చర్, ఆగస్టు16, ప్రభాతవార్త:**




వ్యవసాయ మార్కెట్‌లో సెక్యూరిటీ గార్డులకు పనిచేసే వారికి కనీస వేతనం రూ.26వేలు ప్రకటించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు ప్రభుత్వాన్ని కోరారు. శనివారం మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో తుమ్మల సాంబయ్యతో కలసి ఆయన మాట్లాడుతూ గత 30ఏళ్ల నుండి చాలీచాలని వేతనాలతో మార్కెట్ సెక్యూరిటీ గార్డులు విదులు నిర్వహిస్తున్నారని, వారికి వేతనాలు పెంచకుండా వెట్టిచాకిరి చేయిస్తున్నారన్నారు. సుప్రింకోర్టు కార్మికులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలని చెప్పినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాప్యం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుకే సెక్యూరిటి గార్డ్స్ అని వారితో వేలంపాటలు, క్లర్కు, చెక్‌పోస్ట్ పనులు చేయిస్తున్నారన్నారు. సెక్యూరిటీ గార్డ్సుకు భీమా సౌకర్యం ఈపీఎఫ్, ఈఎస్ఐ పగడ్భందీగా అమలు చేయాలని, 61ఏళ్లు దాటిన వారికి రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ.ఐదు లక్షలు ఇవ్వాలని, పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. అనంతరం సెక్యూరిటీ గార్డ్స్ నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంగరబోయిన వెంకట్ నారాయణ, కార్యదర్శిగా బిక్షపతి, కోశాధికారిగా మల్లయ్య, ఉపాధ్యక్షులుగా ముత్తయ్య, సారయ్య, సహాయ కార్యదర్శిగా సరోజలను కమిటీ సభ్యులుగా ఆంజనేయులు, సురేష్, హుస్సెన్, రమేష్, కిషన్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కుమ్మరికుంట్ల నాగన్న, జయరాజు, రాము, జనార్థన్, రాములు, యాకయ్య, లక్ష్మి, సంధ్య, సోమ్లి, యాకన్న, వీరన్న పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీకృష్ణ-రాధ వేషాధారణలు

**చిన్నగూడూరు, ఆగస్టు16, ప్రభాతవార్త:**



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించు కొని మండలంలో పలువురు ఘనం గా నిర్వహించు కున్నారు. మహిళలు తమ పిల్లలకు శ్రీకృష్ణ- రాధ వేషాలు అలంకరించి మురిసి పోయారు. మండల కేంద్రంలో పాటు మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.

## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలి

**బయ్యారం, ఆగస్టు16, ప్రభాతవార్త:**



రాష్ట్రంలోని మేడ్చల్‌లో ఈ నెల 20,21,22తేదీల్లో జరిగే సిపిఐ నాల్గవ మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ కోరారు. శనివారం మండలకేంద్రంలో సంబంధిత గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాసభలలో జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చించనున్నట్లు పెర్కొన్నారు. రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి రానివ్వకుండా పోరాడాలన్నారు. శాసనసభ ఎన్నికల్లో ఎక్కువ ఎమ్మెల్యే సీట్లలో పోటీ చేయడానికి ఇప్పటినుండే పార్టీ కార్యకర్తలను సన్నధం చేస్తామన్నారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలకు దిశానిర్ధేశం చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్, నాదెండ్ల పద్మ, కలింగ రెడ్డి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## సహకార సంఘాల పదవీకాలం పొడగింపుపై హర్షం

**బయ్యారం, ఆగస్టు16, ప్రభాతవార్త:**



రాష్ట్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పాలకవర్గం పదవీకాలం పొడగింపు పట్ల సొసైటి డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ పీఎసిఎస్ పదవీకాలం మరో ఆరునెలలు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అందుకు కృషిచేసిన డిప్యూటి సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రైతులకు మరికొంతకాలం సేవ చేసే అవకాశం కల్పించడం సంతోషదాయకమన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

## మండల రైతులకు యూరియా కష్టాలు

**-గ్రోమోర్ తెరవక ముందే క్యూలైన్లో రైతుల చెప్పులు**

**బయ్యారం, ఆగస్టు16, ప్రభాతవార్త:**



బయ్యారం మండలంలో వర్షాల ఆధారంగా పొడు సాగు భూముల్లో ఏజెన్సీ రైతులు సుమారుగా పది నుండి పదిహేను వేల ఎకరాల్లో మొక్కజొన్న పంటలను సాగుచేస్తున్నారు. పంటకు యూరియా కోసం మండలకేంద్రంలో గ్రోమోర్ ఎరువుల షాపు తెరువక ముందే ఉదయం నుండి రైతులు తమ చెప్పులను క్యూలైన్లో ఉంచి యూరియా కోసం రైతులు పెద్దసంఖ్యలో పడిగాపులు కాస్తున్నారు. దీనిపై ఏవో రాంజీని వివరన కోరగా కొంతమంది రైతులు, దళారి వ్యాపారులు తమకు కావాల్సిన యూరియా కంటే ఎక్కువ మొత్తంలో యూరియాను నిల్వ చేస్తున్నారని అలా నిల్వ చేసిన యూరియా దళారులు ఎక్కువ ధరలకు విక్రయిస్తుండడం వలన యూరియా కృత్రిమ కొరత ఏర్పడుతుందన్నారు. యూరియా దొరకని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా కావాల్సినప్పుడు తీసుకుంటే ఏ ఇబ్బంది ఉండదని తెలిపారు. రైతులు నానో యూరియాను యూరియాకు ప్రత్యమ్నాయంగా వాడకంపై దృష్టి సారించాలన్నారు.

## ఘనంగా శ్రీకష్ణజన్మాష్టమి వేడుకలు

**గార్ల, ఆగస్టు16, ప్రభాతవార్త:**



శ్రీకృష్ణజన్మాష్టమిని పురస్కరించుకొని ఖమ్మం ఇస్కాన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం గార్లలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటగా భక్తులు హరినామ సంకీర్తన చేశారు. కోలాటం ఆడారు. ఈ కార్యక్రమానికి వచ్చిన పిల్లలతో ఉట్టికొట్టిచ్చారు. పిల్లలకు శ్రీకృష్ణ-రాధ వేషాధారణ పోటీలు నిర్వహించి పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం తీర్థప్రసాదలు పంపిణీ చేశారు. ఆలయ అర్చకులు అచ్యుతానంద శాస్రోక్తంగా నిర్వహించారు. సత్యం, రాంభద్రయ్య, శ్యామలమాతాజి, విజయలక్ష్మి, హేమవతి, శ్రీను, రాజేందర్, రాజు, కుటుంబరావు, వేణుగోపాల్, శ్రీను, కోటేష్, ఉపేందర్‌రెడ్డి, అనిల్, రమేష్ భక్తులు పాల్గొన్నారు.

## కృష్ణుని వేషాధారణలో చిన్నారులు

**చిన్నగూడూరు, ఆగస్టు16, ప్రభాతవార్త:**



శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరిం చుకొని శనివారం మండల కేంద్రంలోని సమర్ధ విద్యాని కేతన్ పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులు గోపిక, శ్రీకృష్ణ వేషాధారణలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి మోక్షం ఎప్పుడో..?

**మండలాన్ని ఏర్పాటు చేసిన పార్టీకి మండల అధ్యక్షుడు కరువు**

**స్థానిక సంస్థల ఎన్నికల ముందర పార్టీలో సిసి రోడ్ల పంచాయతీ**

**ఇనుగుర్తి ప్రభాతవార్త ఆగస్టు 16**

రాష్ట్రంలో గత బిఆర్ఎస్ అధికారం చేపట్టిన క్రమంలో నూతన మండలాలకు శ్రీకారం చుట్టుకున్న విషయం అందరికీ తెలిసిందే.. గత 10 ఏళ్ల కాలంలో గల్లీ మేర ఢిల్లీ మేర అన్నటువంటి నాయకుని మండలంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడి ఎన్నిక కరువైంది తెలంగాణ రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లాలోని ఇనుగుర్తి మండలాన్ని ఉమ్మడి కోమటిపల్లి, చెట్లముప్పారం, చిన్న నాగారం, అయ్యగారిపల్లి, లక్ష్మీ మ్రపురం, ఇనుగుర్తి గ్రామాలలోని తండాలతో కలిపి మొత్తం 12 గ్రామపంచాయలతో ఇనుగుర్తి మండలాన్ని 2022 జూలై 27న గత బీఆర్ఎస్ ప్రభుత్వం మండలంగా ఏర్పాటు చేసింది కానీ అధికారంలో ఉన్నప్పుడు మండల కేంద్రంలో భిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో విఫలం అయింది తద్వారా స్థానిక శాసనసభ ఎన్నికలలో మండల బాడీ లేకపోవడంతోనే మండలంలో ఎవరికి వారే యమునా తీరే అని వ్యవహరించడంతో మండలంలో భిఆర్ఎస్ ఓట్ బ్యాంకు తగ్గిందని చెప్పకనే చెప్పుకోవచ్చు ఓవైపు గల్లీ నుండి ఢిల్లీ దాకా ఉన్న పార్టీ నేత సొంత మండలంలో మెజారిటీ రాకపోవడానికి కారణం మండల పార్టీకి అధ్యక్షుడు లేకపోవడమే కారణం అని గతంలో నాయకులలో బహిరంగ రహస్యంగా మారింది మండల కేంద్రంలో రుణమాఫీ పూర్తిగా కాక రైతన్నలు ఇబ్బందులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల పై ఎండగట్టడానికి మండలంలో భిఆర్ఎస్ పార్టీ నుండి సమన్వయం చేసి పార్టీ పరంగా ఒక నాయకుడు లేకపోవడం ఎవరికి వారే అనే చందంగా తయారయింది గత శాసనసభ ఎన్నికలలో వెయ్యి ఓట్లు మెజారిటీ ఇచ్చి 2023 ఎన్నికలు వచ్చేనాటికి మండలాన్ని ప్రకటించినా ఆ మైలేజ్ ని సాధించడంలో విఫలం అయిందని చెప్పకనే చెప్పవచ్చు మండలం ఏర్పాటు చేసిన నాటి నుండి నేటి వరకు మండలంలో అగ్ర నాయకులు కార్యకర్తలు నాయకులతో ఒక సమావేశం కూడా పెట్టకపోవడం కూడా ఇందుకు ఒక కారణం 2025 స్థానిక సంస్థల ఎన్నికల ముందు అయినా మండలంలో భిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష పదవికి మోక్షం జరిగేనా అని పార్టీ నాయకులలో చర్చ చేస్తున్నట్లుగా గుసగుసలు వినిపిస్తున్నాయి ఇంతలోపే రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మండల ఏర్పాటుకు సహకరించిన అన్ని గ్రామాలకు ఇచ్చిన మాట ప్రకారం దాదాపు కోటి 20 లక్షల రూపాయలు మండలంలో సిసి రోడ్లు మంజూరు చేశారు ఉద్దేశం మంచిదే అయినా కేవలం ఊరుకు ఒక్కరు ఇద్దరూ నాయకులనే పిలిపించుకొని మంజూరు చేసినట్లు ఆ పార్టీ నాయకులే కొందరు చెప్పి ఇంకొందరు చెప్పక లోలోపల తర్జన పడుతున్న విధంగా ఆవేదన చెందుతున్నారు ఇప్పటికైనా మండలంలో పార్టీ చిగురించాలంటే అందరి నాయకులు కార్యకర్తలతో సమిష్టిగా కృషి చేసి ఒక్కతాటిపైకి రావలసిన సందర్భం అవసరం ఎంతైనా ఉంది

**చిన్న నాగారం గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్ మాట్లాడుతూ** టిఆర్ఎస్ పార్టీ



అధికారం కోల్పోయి నప్పటికీ పార్టీ వెంటే వెన్నంటి ఉన్న మాకు తగిన గుర్తింపు ఇవ్వక పోవడం ఆర్థికంగా, అధికార పార్టీ ఒత్తిళ్లకు లొంగకుండా ఎన్ని ఇబ్బందులు ఉన్నా పార్టీకి అండగా ఉంటున్నామని అభివృద్ధికి మేము ఏమీ అడ్డు కాదు కానీ పార్టీ మీటింగ్ అయినప్పుడు మాకు తెలియజేస్తారు కానీ పనులు మంజూరు చేసేటప్పుడు మేము గుర్తుకు రామా అని పార్టీ పెద్దలకు గుర్తుచేస్తూ ఆవేదన వ్యక్తం చేశారు

**ఇనుగుర్తి గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్ మాట్లాడుతూ** పార్టీ



ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు టిఆర్ఎస్ పార్టీలో ఉంటూ సరైన గుర్తింపు ఇవ్వకపోవడం కొత్త వారిని దగ్గరికి చేసుకొని పాతవారిని విస్మరించడం బాధిస్తుందని ఇప్పటికైనా పార్టీ పెద్దలు పూనుకొని మండలం మరియు గ్రామాల లో పార్టీని పటిష్టం చేయాలని కోరారు

# తొర్రూరు వార్త

## గుంతలు పడిన రోడ్డను పక్క మరమత్తులు చేపట్టాలి

**నెల్లికుదురు, ఆగస్టు 16, ప్రభాతవార్త**



గుంతలు పడిన రోడ్డను పక్క మరమత్తులు చేపట్టాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో మండలంలోని మదనతూర్తి స్టేజీ సమీపంలో రాస్తారోఖో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు పలువురు మాట్లాడుతూ.... రహదారి తెగిపోయ్యి నెలలు కావస్తున్నప్పటికి రోడ్డు మరమత్తులు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుండటంతో, ప్రమాధాలు జరిగే పరిస్దితి నెలకొందన్నారు. ఇప్పటికే పలువురు వాహానఛోదకులు ఈ గుంతలను తప్పించపోయ్యి చేతులు, కాల్లు విరగొట్టుకున్న సందర్భాలు ఉన్నాయని, ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు తోడు గతంలో రావిరాల చెరువు కట్ట తెగినప్పటికి నేటికి పూడ్చకపోవడంతో చెరువు నుండి వచ్చే వరుదతో రోడ్డు పక్కను ఉన్న రైతుల పోలాలకు గండ్లుపడుతుండటంతో రైతులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్దితి నెలకొందన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి మరమత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పెరుమాండ్ల బాబుగౌడ్, వడ్కపురం రమేష్, రాందాస్ , బాలాజీ, నాగరాజు, యాకన్న, మల్సూర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్య ఉంటే సమాచారం అందించండి

**నర్సింహులు పేట, ఆగస్టు 16 ప్రభాతవార్త**

మండలంలో విద్యుత్తు గృహాలలో వ్యవసాయ బావుల దగ్గర ఎలాంటి విద్యుత్ సమస్యలుంటే వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలని విద్యుత్ శాఖ ఏఈ పాండు నాయక్ అన్నారు శనివారం మండలంలోని పెద్దనాగరం గ్రామంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత మరియు పొలం బాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ సమస్య ఉంటే సిబ్బందికి సమాచారం అందించాల తప్ప నేరుగా ఎవరు కూడా విద్యుత్ ట్రాన్స్ఫారం వద్దకు వెళ్లకూడదని ఆయన సూచించారు అనంతరం పెద్ద నగరం గ్రామంలో విద్యుత్ సమస్య ఓవర్ లోడ్ ఉండడంతో 15 కెవికె ట్రాన్స్ఫారం నుండి 25 కెవికె నూతన ట్రాన్స్ఫార్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో లైన్మెన్ లింగయ్య సిబ్బంది అశోక్ ప్రశాంత్ రఫీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**మహబూబాబాద్ టౌన్, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

మహబూబాబాద్లో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో విద్యార్థులతో శ్రీకృష్ణ, గోపికమ్మల వేషాధారణలు వేయించి వేడుకలు నిర్వహించారు. మహిళలు తమ కుమారులకు శ్రీకృష్ణుని వేషం, కుమార్తెలకు గోపికమ్మల వేషం వేయించి సంతోషపడ్డారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణ, గోపికమ్మల వేషాధారణలో చిన్నారులు పలువురిని ఆకట్టుకున్నారు.



## మాజీ ఎమ్మెల్యే దుగ్యాల సేవలు మరువలేనివి

**తొర్రూర్ ఆగస్టు 16 ప్రభాతవార్త**



చెన్నూరు మాజీ ఎమ్మెల్యే దివంగత నేత దుగ్యాల శ్రీనివాసరావు సేవలు అభినంద నీయమని తొరూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక విశ్రాంతి భవనంలో దుగ్యాల శ్రీనివాసరావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వెల్తూరి మల్లేశం, మిట్ట కోల లక్ష్మణ్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ ఈ కార్యక్రమానికి చైర్మన్ తిరుపతిరెడ్డి హాజరై మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాత చెన్నూర్ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశారు తొర్రూర్ లో కోర్టు, డిగ్రీ కాలేజ్, సెంట్రల్ లైటింగ్, రైతుల కోసం సబ్ స్టేషన్ల నిర్మాణానికి కృషి చేశాడని కొనియాడారు, ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరి ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ సహాయం కృష్ణ కిషోర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంచు సంతోష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల. నరేందర్ రెడ్డి , మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మెరుగు మల్లేశం గౌడ్, దేవరకొండ శ్రీనివాస్ ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## ఉధృతంగా జిన్నెల వాగు

**-నిలిచిన రాకపోకలు**

**చిన్నగూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి చిన్నగూడూరు పగిడిపల్లి మద్య ఉన్న జిన్నెలవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో మండలకేంద్రం నుండి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో పగిడిపల్లి గుండంరాజుపల్లి గ్రామ ప్రజలు మండల కేంద్రానికి రావాలి అంటే చుట్టూ తిరిగి రావాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా జిన్నెలవాగుపై లెవెల్ బ్రిడ్జిని నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన సిఎండి బలరాం

**గార్ల, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



గార్ల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాజ్కుమార్ జాదవ్ ఆహ్వానం మేరకు మహబూబాబాద్ జిల్లాకు వచ్చిన సింగరేణి సంస్థ సిఎండి బలరాం ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా మండల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ ఆసుపత్రిలో కొరతగా ఉన్న ఆక్సిజన్ ప్లాంట్, ఎలక్ట్రిక్ జనరేటర్, ఎక్స్ రే, యూఎస్జి స్కానింగ్ మిషన్, శవపరీక్ష గదుల ఏర్పాటుకు కృషిచేయాలని కోరగా సానుకూలంగా స్పందించి వారు మాట్లాడుతూ ప్రపంచంలో అతి గొప్ప సేవ వైద్యం మాత్రమేనని అన్నారు. గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు అత్యవసర సమయాల్లో అందుతున్న ప్రభుత్వ వైద్య సేవలలో ఎటువంటి ఆటంకం కలుగకూడదని సింగరేణి సంస్థ తరుపున తప్పకుండా అవసరమైన సామాగ్రిని ఆసుపత్రికి అందేవిధంగా కృషిచేస్తానని హామీఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హన్మంతరావు, వైద్య సిబ్బంది ఆశ, శ్రీను, లత, షాహిన్, ఉమా, ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు యాకుబ్పాషా, వీరస్వామి, రడం, భరధ్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలను అదిరోహించాలి

**గార్ల, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



విద్యార్థులు కష్టపడి ఇష్టంగా చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని సిఎండి బలరాం అన్నారు. శనివారం బంజార సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్టల్, స్కూల్ని కుటుంబ సభ్యులతో కలసి సందర్శించారు. బంజార సేవా సమితి వారికి సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ హైద్రాబాద్ వారు మూడు అధనపు గదులను నిర్మించి ఇవ్వడంతో వాటిని ప్రారంభించారు. పిల్లలు బాగా చదివి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సాదించాలన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య, అజ్మీరా తుకారాం, సేవా సమితి అధ్యక్షుడు జోగ్రాం, బానోత్ సేవా, అద్యాపక బృదం, సిబ్బంది పాల్గొన్నారు.

## వాగులను పరిశీలించిన అదనపు కలెక్టర్ అనిల్ కుమార్



*కొత్తగూడ ఆగస్టు 16 ప్రభాత వార్త*

గత కొద్ది రోజుల నుండి అతి భారీ వర్షాలు కురవడంతో దలంలో వాగుల వద్ద వరద ఉధృతి పెరిగి రాకపోకలు స్పందించడంతో మహబూబాద్ జిల్లా అదనం కలెక్టర్ అనిల్ కుమార్ శనివారం గుంజేడు వాగు, రాళ్లతోటే వాగు, రేణ్య తండా గ్రామాన్ని పరిశీలించారు. మండల అధికారులు ఇలాంటి సంఘటన జరగకుండా అందుబాటులో ఉండాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ రాజు, ఆర్ ఐ పరమేశ్వర్, సీనియర్ అసిస్టెంట్ సాంబయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి సుమన్ రెడ్డి తదితరులు వున్నారు.

## గ్రామాలలో ఘనంగా ఉట్టికొట్టే వేడుక

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాత వార్త*



శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గూడూరు మండలంలోని పలు గ్రామాలలో శనివారం రాత్రి ఉట్లు కొట్టే పండుగను ఘనంగా నిర్వహి ంచుకున్నారు. కృష్ణాష్టమి పర్వదినం రోజు ప్రత్యేక పూజలతో పాటు ఈ ఉట్లు కొట్టే వేడుకకు కూడా ప్రాధాన్యతనిస్తారు. మండలంలోని అపరాజుపల్లి గ్రామంలో నిర్వహించిన ఉట్లు కొట్టు వేడుక గ్రామస్తులను ఎంతగానో అలరించింది. అక్కడి యాదవ సంఘం ఆధ్వర్యంలో రెండు రకాలుగా ఈ వేడుకను అట్టహాసంగా నిర్వహించారు. పలువురు యువకులు ఈ వేడుకలో ఉత్సాహంగా పాల్గొ న్నారు. అదేవిధంగా వ వెంగంపేట గ్రామంలో అక్కడి యాదవ సంఘం ఆధ్వర్యంలో, పొనుగోడు గ్రామంలో శ్రీ శివాంజనేయ స్వామి ఆలయం వద్ద శ్రీ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కూడా ఈ ఉట్ల పండుగను ఘనంగా నిర్వహించారు. పొనుగోడులో పోటీపడి ఉట్లు కొట్టి ప్రథమ స్థానంలో నిలిచిన యువకులకు 10116/రు నగదు బహుమతిని నిర్వాహకులు అందజేశారు.

## అంగన్వాడీ కేంద్రంలో కృష్ణజయంతి



*గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*

శ్రీకృష్ణజన్మాష్టమి సందర్భంగా పట్టణంలోని ఎస్సీకాలనీ అంగన్వాడీ కేంద్రంలో (గూడూరు పడమర) బాలగోపాలం కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రం లబ్దిదారులుగా ఉన్న చిన్నారులను వారి తల్లిదండ్రులు శ్రీకృష్ణుడు, గోపికల అవతారంలో ప్రత్యేకంగా అలంకరించి కేంద్రానికి తీసుకొచ్చారు. అంగన్వాడీ టీచర్ రమ ఆధ్వర్యంలో కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆశ వర్కర్ గీతతో పాటు పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి పొంగిన పాకాల వాగు

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*




మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వాగులు, కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. రాత్రి కురిసిన వర్షానికి తెల్లవారే సరికి పాకాల వాగు ఉధృతి ఒక్కసారిగా పెరిగింది. గూడూరు సమీపంలో ఈ వాగు వంతెనపై నుండి ప్రవహించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వాగు పొంగి ప్రవహిస్తున్న కారణంగా గూడూరు-కేసముద్రం, గూడూరు-నెక్కొండ మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగును చూసేందుకు మహిళలతో సహా జనం తరలిరాగా వారు వాగు పరిసరాలకు వెళ్లకుండా పోలీసు, పంచాయతి, రెవెన్యూ అధికారులు, సిబ్బంది అవసరమైన ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. చెట్ల కొమ్మలు, ట్రాక్టర్ అడ్డంగా పెట్టి వాగు సమీపంలో ఇరువైపులా రోడ్డును మూసి వేసారు. వాగు ప్రవాహ ఉధృతి శనివారం రాత్రి వరకు కూడా తగ్గలేదు. పోలీస్‌తో పాటు పంచాయతి, రెవెన్యూ సిబ్బంది అక్కడ కాపలాగా ఉండి జనం వాగు నీటి వద్దకు వెళ్లకుండా నియంత్రించారు. వాగు మీదుగా ఇరువైపులా విద్యుత్‌లైన్లు ఉండడంతో విద్యుత్ సిబ్బంది కూడా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టారు. భారీ వర్షం కారణంగా మండలంలో అక్కడక్కడ ప్రత్తి, వరి పంటలు ముంపుకు గురైనట్లు తెలిసింది. వద్దిరగూడెం-బొల్లెపల్లి మధ్యలోని పెట్రోల్‌బంక్ సమీపంలో రోడ్డుపై కాజ్వే పొంగి ప్రవహించడంతో ఆ మార్గంలో కూడా రాకపోకలు కొద్దిసేపు స్తంభించాయి. కాగా వాగు అవతలివైపు ఉన్న పొనుగోడు, అయోధ్యాపురం, రాములుతండా, గాజులగట్టు, గుండెంగ, మదనాపురం గ్రామాలకు చెందిన వారు మండల కేంద్రానికి దామరవంచ మీదుగా రాకపోకలు నిర్వహించారు. ఇదిలా ఉండగా పాటిమీదితండా-లక్ష్మీపురం గ్రామాల మధ్యలో రోడ్డుపైకి వాగు నీరు కమ్మడంతో ఈ మార్గంలో కూడా రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. మండలంలోని అన్ని చెరువులు మత్తడి పోస్తూ జలకళను సంతరించుకున్నాయి. మండలంలో శుక్రవారం రాత్రి కురిసిన వర్షం 9 సెం.మీ.గా నమోదైంది.

## పెరిగిన జలపాతం ఉధృతి

### సందర్శకులకు బ్రేక్

*గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త*



భారీ వర్షం కారణంగా మండలంలోని సీతానాగారం శివారు కొమ్ములవంచ అటవీప్రాంతంలో ఉన్న భీమునిపాదం జలపాతం శనివారం ఉగ్రరూపం దాల్చింది. జలపాతానికి చెందిన వాగుకు భారీ వరద రావడంతో జలపాతం ఉధృతి పెరిగింది. దీంతో శనివారం జలపాతం వద్దకు అటవీ, పోలీస్‌శాఖల వారు సందర్శకులను అనుమతించలేదు. జలపాతానికి వెళ్లే మార్గాన్ని మూసివేసి ముందుజాగ్రత్త చర్యలు చేపట్టారు. సుమారు 70 అడుగుల పైనుండి దునికిపడుతున్న జలపాతం సవ్వడితో ఆ ప్రాంతమంతా ప్రతిధ్వనించింది. ఇడిసి వాచర్లు ఆ ప్రాంతంలో కాపలాగా ఉన్నారు.

## రాయితీ పై వ్యవసాయ పరికరాలు

*.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.*

.రాయితీపై వ్యవసాయ పరికరాలన్నీ పొందడానికి రైతులు దరఖాస్తు చేసుకోవాలని తంగళ్ళపల్లి మండల వ్యవసాయాధికారి కే సంజీవ్ శనివారం రోజున ఓ ప్రకటనలో తెలిపారు.202526 సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, మహిళా రైతులు,5 ఎకరాల్లోపు ఉన్న చిన్న,సూక్ష్మ రైతులకు 50 శాతం, ఇతర రైతులకు 40 శాతం చొప్పున సబ్సిడీ మీద పరికరాలు అందిస్తామని పేర్కొన్నారు.పనిముట్ల వివరాలు బాటరీ స్ప్రేయర్, పవర్ స్ప్రేయర్, రోటవేటర్, కల్టివేటర్, బ్రష్ కట్టర్ మరియు సీడ్కం ఫర్టిలైజర్ డ్రిల్ అందుబాటులో ఉంటాయని తెలిపారు.రాయితీ పొందడానికి అర్హతగల రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుని,మట్టి నమూనా పరీక్షలు చేసుకొని ఉండాలి అని అన్నారు.రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు,ఆధార్, పాస్‌బుక్, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్, అప్లికేషన్ ఫామ్ జత చేసి ఈ నెల 23వ తేదీలోపు వ్యవసాయ విస్తరణ అధికారులకు రైతులు సమర్పించగలరు అని కోరారు.




## వర్షానికి రోడ్లపై కూలిన భారీ వృక్షాలు

*గంగారం ఆగస్టు 16 ప్రభాతవార్త*



భారీ వర్షాలకు కొత్తగూడ నుండి గంగారం వైపు వెళ్లే ప్రధాన మార్గంలో గంగారం మండల పరిధిలో భారీ వృక్షాలు కూలిపోయాయి.అప్రమత్తమైన స్థానిక ఎస్ ఐ రవికుమార్ సిబ్బందితో కలిసి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు.జేసిబి సహాయం తో రహదారికి అడ్డుగా ఉన్నచెట్లను తొలగించి ,ప్రమాదకరంగా ఉన్న కల్వర్టుల దగ్గర ఉన్న గుంతలను పూడ్చారు భారీ వర్షాల నేపథ్యంలో వాహనదారులు ప్రజలు అత్యవసరం అయితే తప్ప ఇంటి నుండి బయటకు రాకూడదని ఎస్ ఐ రవికుమార్ విజ్ఞప్తి చేసారు ఈ సహాయక చర్యల్లో గంగారం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు ఆర్ అండ్ బి ఏ ఈ గంగారం యూత్ సభ్యులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుక

*కొత్తగూడ ఆగస్టు 16 ప్రభాతవార్త*



త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక మహబూబాబాద్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం లో జవహర్ లాల్ నెహ్రూ యువజన సంఘం అధ్యక్షులు మల్లెల రణధీర్ ఆధ్వర్యంలో వేదిక నిర్మించి శ్రీ కృష్ణ ప్రతిమ కొలువు తీర్చి పూజా ఘనంగా పూజలు నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఉదయం పూజాది కార్యక్రమాలు అనంతరం కృష్ణ కొలువు వేదిక శ్రీకృష్ణ ప్రతిమ ఊరేగింపు కార్యక్రమం ఆర్టీసి బస్ స్టాండ్ కృష్ణ ప్రతిమ కొలువు వేదిక నుండి బయలు దేరి చౌరస్తా నుండి అంగడి రోడ్ మీదుగా జే ఎల్ ఎన్ వై సి యూత్ క్లబ్ గల్లీ, గాంధీనగర్ వరకు వెళ్లి, తిరిగి అదే మార్గం లో కృష్ణ కొలువు కృష్ణ కొలువు వద్దకు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు పుర వీధులలో అంగరంగ వైభవంగా జరిగింది . భగవద్గీత శ్లోక ఉచ్చారణ లతో భక్తులు పరవశించి ఊరేగింపు లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఉత్సవ కమిటీ నిర్వాహకులు గట్టి వీరలక్ష్మీ ౖ, కృష్ణవేణి, కృష్ణ , వీరస్వామి, సుధాకర్, రాజలింగం, రజిత, లలిత పాపక్క, హేమలత, సుమలత, లలిత, సుష్మ నిరోష , సంతోష శ్రీ సాయి, వంశీకృష్ణ , సంయుక్త శ్రీలత, సారమ్మ , సుజాత, కాలయుక్తి ఈశ్వర్, హర్షవర్ధన్ , ఆర్య వర్ధన్ రమేష్ష, యే సుధ లు పాల్గొన్నారు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని పల్లకి మోశారు.శ్రీకృష్ణ జన్మాష్టమి లోని అష్టమి తిథి యొక్క జన్మ రహస్యం మోక్షం నుండి అనగా పూర్ణత్వం నుండి వచ్చి పుట్టినట్లు గుర్తుగా పౌర్ణమి నుండి చంద్రుడు తగ్గుతూ పోయిన అష్టమి రోజు అనగా కృష్ణ పక్షం లో గల 15 రోజుల్లో మధ్యలో నున్న అష్టమి రోజు శ్రీ కృష్ణుడు జన్మించడం జరిగింది. శ్రీకృష్ణుడు చెప్పిన జ్ఞానం ను ఆచరించిన వాడు మోక్షం వైపు పోగలడు. లేదంటే అజ్ఞాని గా ఉండి అమావాస్య చీకటి పోతాడు , అంటే జన్మలలోకి వెళతాడు అని అర్థం. అందుకే శ్రీ కృష్ణుడు పౌర్ణమి అమావాస్య లకి మధ్యలో ఉన్న అష్టమి నే ఎంచుకుని జగద్గురువుగా పుట్టడం జరిగింది.జ్ఞాన, అజ్ఞానం లకు వారధిగా శ్రీకృష్ణుడే ఉన్నాడు అని శ్రద్ధ తో జ్ఞానం నేర్చుకోవాలని తెలిపారు.

# భారీ నీటి ప్రవాహంతో ఉన్న కాజ్వే

**-ప్రజలను అప్రమత్తం చేస్తున్న పోలీసులు**

**-రికార్డు స్థాయిలో నల్లబెల్లి మండల వర్షాపాతం**

**-వరద నీటితో పొంగిపొర్లిన లోలెవల్ కాజ్వేలు, చెరువులు**

**-మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న జిల్లా కలెక్టర్**

**-భయాందోళనలో మండల ప్రజలు**

నల్లబెల్లి, ఆగస్టు 16, ప్రభాతవార్త





శుక్రవారం అర్ధరాత్రి నల్లబెల్లి మండలంలోని పలు చోట్ల రాష్ట్ర స్థాయిలోనే రికార్డు స్థాయిలో 11 సెంటీమీటర్ల వర్షాపాతం నమోదైనట్లు స్థానిక తహసీల్దార్ ముప్పు కృష్ణ పేర్కొన్నారు. ఈ భారీ వర్షాపాతం నమోదు కావడంతో మండలంలోని పలు గ్రామాలలో లోలెవల్ కాజ్వేలు, చెరువులు, కుంటలు వరద నీటితో పరవల్లు తొక్కాయి. మండల కేంద్రం నుండి లెంకాలపల్లి గ్రామం మీదుగా నందిగామ రేలకుంట జంట గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో ఉన్నటువంటి ముద్దునూరు వాగు లోలెవల్ కాజ్వేపై నీటి ప్రవాహం సుమారు 8.1/2 ఫీట్ల ఎత్తులో ప్రవహించడంతో ఈ గ్రామాల మధ్య రవాణా సౌకర్యానికి అంతరాయం కలిగింది. ఇదిలా ఉండగా ఈ ప్రాంతం నదిప్రవాహంలాగా నీటితో నిండిపోయి పంట పలాలు నీటమునిగాయి. మరోపక్క ములుగు ముండలం, ములుగు జిల్లా మహ్మద్‌గౌస్‌పల్లి గ్రామం నుండి మండలంలోని నందిగామ రేల కుంట గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్నా భారీ లోలెవల్ కాజ్వేపై వర్షపు నీరు పరవళ్లు తొక్కుతు ప్రవహించడంతో ఆ వైపు సైతం ఈ గ్రామాలకు సంబంధాలు లేనట్టుగానే అనిపించాయి. దీంతో మండల ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయాందోళనకు గురయ్యారు. ఈయేడు వర్షాకాలంలో అన్ని ప్రాంతాలలో కురిసిన వర్షాల కంటే నల్లబెల్లి మండలంలో కేవలం మూడు గంటల్లోనే 11 సెంటిమీటర్ల వర్షాపాతం నమోదు కావడం గమనార్హం.

**-జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన....**

శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షాలతో కుంటలు, చెరువులు, లోలెవల్ కాజ్వేలు, నిండుకుండలా కనిపించి రాకపోకలకు అంతరాయం కలగడంతో విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ సత్యశారద రెవిన్యూశాఖకు ఆదేశాలు జారీ చేయడంతో పాటు మండలంలోని పలు ప్రాంతాలలో శనివారం సుడిగాలి పర్యటన చేశారు. వెంకటాపాలెం చెరువు, మంగళి చెరువుకు సంబంధించిన మత్తళ్ల పరవళ్ల తొక్కుతూ ముద్దునూరు లోలెవల్ కాజ్వేపై సుమారు 8 ఫీట్ల ఎత్తుతో నీరు ప్రవహించడంతో ఆయా గ్రామాలకు రవాణా సౌకర్యంతో పాటు ఎటు వెళ్లకుండా సంబంధాలు తెగిపోయిన విషయాన్ని గమణించిన కలెక్టర్ కాజ్వే వద్దకు చేరుకొని నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నట్లుగా వాతావరణ శాఖ తెలియజేసిందని ఈ విషయంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆమె సూచించారు. చేపలు పట్లే వాళ్లు సైతం వరద ఉదృతి తగ్గాకనే చేపలు పట్టాలని ఆమె సూచించారు. అంతకు ముందు వేకువ జామున్నే నీటి ప్రవాహం విషయం తెలుసుకున్న తహసీల్దార్ ముప్పు కృష్ణ స్థానిక ఎస్ఐ వీ గోవర్ధన్ హుటాహుటిన రహదారిపై వెళుతున్న నీటి ప్రవాహం వద్దకు వెళ్లి ఆవైపు వాహనాలతో పాటు ప్రజలు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టి పోలీస్, రెవిన్యూ సిబ్బంది ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రహారా ఏర్పాటు చేశారు. ఇది గమణించిన జిల్లా కలెక్టర్ సత్యశారద మాట్లాడుతూ ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో వివిధ శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందించాలని ఆమె ఆదేశించారు. భారీ వర్షాపాతం నమోదు కావడాన్ని గమణించిన ఆమె అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వీరి వెంట



తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎంపిడివో రవి, ఎస్ఐ గోవర్ధన్‌తో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు ఉన్నారు.

## నాప అధ్యక్షులు , హనుమకొండ పద్మశాలి జిల్లా కార్యాలయ సందర్శన

హన్మకొండ బ్యూరో.ఆగస్టు 16.



కొండ ప్రభాకర్ ప్రెసిడెం ట్ (నాప)2025 ఎలెక్ట్, నార్త్ అమెరికా పద్మ శాలి అసోసియేషన్ గ అధ్యక్షులుగా ఎన్నికై మొట్టమొదటి సారి వారు హనుమ కొండ జిల్లాకు విచ్చే యడం జరిగింది. ప్రభాకర్ భవాని నగర్ కు చెందిన హనుమకొండ నివాసి కావడం మన హనుమకొండ పద్మశాలి సంఘమునకు గర్వకారణం. హనుమకొండ జిల్లా పద్మశాలి కార్యాలయంలో శ్రీ వైద్యం రాజగోపాల్ వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అభినందనలు తెలియజేస్తూ జ్ఞాపిక అందజేసి సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొండా ప్రభాకర్ మాట్లాడుతూ, మన పద్మశాలి సంఘానికి అన్నివేళలా సహాయ సహకారాలు సర్వీస్ ప్రోగ్రామ్స్ చేయడానికి హనుమకొండ జిల్లా సంఘానికి అండగా ఉంటామని తెలియజేశారు. ఉదాహరణకు, హెల్త్ క్యాంపు లో ఉచిత మందులు పంపిణీ, అభాగ్యులకు సహాయము మున్నగినవి చేయగలమని తెలియపరిచారు. రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్ మాట్లాడుతూ నాపా 202526, అధ్యక్షులుగా సెప్టెంబర్ లో పదవి చేపట్టబోతున్న కొండా ప్రభాకర్ , చేపట్టబోయే పదవిలో విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు హనుమకొండ పద్మశాలి సంఘమునకు సర్వీస్ ప్రోగ్రాం చేయుటకు సహాయ సహకారాలు అందించుటకు వారు స్నేహస్తం చాపినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఒక ఆధార్ కార్డుకు ఒక యూరియా బ్యాగ్

### యూరియా కోసం లైన్లు కట్టిన రైతులు

గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త



గూడూరు పిఎసిఎస్‌కు శనివారం యూరియా స్టాక్ రావడంతో ఆరోజు ఉదయం నుండే రైతులు భారీ క్యూ కట్టారు. అంతకుముందు అనుభవంతో పిఎసిఎస్ ప్రాంగణంలో ముందు జాగ్రత్తగా కర్రలతో బారికేడ్లు ఏర్పాటు చేయగా రైతులు యూరియా కోసం పోటి పడ్డారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి యూరియా కోసం పెద్దమొత్తంలో తరలివచ్చిన రైతులు వర్షాన్ని కూడా లెక్క చేయకుండా మహిళలతో సహా క్యూ కట్టారు. ప్రాంగణంలో ఉన్న బారికేడ్లలోనే కాకుండా రోడ్డుపైన కూడా రైతులు క్యూలో రెండు వరసలుగా నిలబడ్డారు. పిఎసిఎస్ కౌంటర్ ద్వారా ఈనెల 12న 440 యూరియా బస్తాలు రైతులకు పంపిణి చేయగా మరో 130 మందికి మందస్తు టోకన్లు జారీ చేసారు. ఐదు రోజుల తర్వాత శనివారం మరో 888 యూరియా బస్తాలు దిగుమతి కావడంతో రైతులంతా ఒక్కసారిగా ఎగబడ్డారు. ఎలాంటి గొడవలు జరగకుండా యూరియా కొరకు వచ్చిన వారిని క్యూలైన్‌లో ఉంచేందుకు పోలీసులు నానా తంటాలు పడ్డారు. ఎస్ఐ గిరిధర్‌రెడ్డి స్వయంగా పిఎసిఎస్ వద్ద ఉండి పరిస్థితి పర్యవేక్షించగా సిఐ సూర్యప్రకాష్ కూడా సందర్శించి పంపిణి తీరును పరిశీలించారు. వచ్చిన యూరియా మొత్తం పంపిణి జరగగా మరో 400 మందికి ముందస్తు టోకన్లు జారీ చేసినట్లు సిఇఓ రాజేష్ తెలిపారు. ఒక ఆధార్‌కార్డుకు ఒక యూరియా బస్తా చొప్పున యూరియాను అందజేయగా యూరియా బస్తాల పంపిణిని వ్యవసాయాధికారి అబ్దుల్‌మాలిక్ పర్యవేక్షించారు. ఈ పంపిణి ప్రక్రియ ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఇక పాకాలవాగు వంతెనపై నుండి పొంగి ప్రవహించడంతో అవతలి గ్రామాల నుండి యూరియా కొరకు వచ్చిన రైతులు మరింత ఇబ్బందిగి గురయ్యారు.



## గూడూరును సందర్శించిన కలెక్టర్

గూడూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షం నేపథ్యంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పో తన పరిశీలనలో భాగంగా శనివారం గూడూరు మండల కేంద్రాన్ని సందర్శించారు. పట్టణ సమీపంలోని పాకాలవాగు వంతెనపై నుండి ప్రవహిస్తున్న క్రమంలో కలెక్టర్ వాగు వద్దకు చేరుకొని ప్రవాహ ఉధృతిని పరిశీలించారు. ఆ ప్రాంతంలో తీసుకుంటున్న ముందు జాగ్రత్తల గురించి తహసిల్దార్ నాగభవానిని అడిగి తెలుసుకున్నారు. కాగా అప్పటికే గూడూరు సిఐ సూర్యప్రకాష్, ఎస్ఐ గిరిధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో పోలీసులు వాగు వద్ద రహదారిని మూసి వేసారు. హెచ్చరిక ఫ్లెక్సీ ఏర్పాటు చేసారు. పంచాయతి, రెవెన్యూ, పోలీసు సిబ్బంది కాపలాగా ఉన్నారు. కాగా మండలంలో వర్షప్రభావం, వాగులు, కాలువల ఇబ్బందుల గురించి కూడా అడిగి తెలుసుకున్న కలెక్టర్ మండలంలో అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ సందర్శన సమయంలో ఇంకా ఇంచార్జి ఎంపిడిఓ సత్యనారాయణ, ఐబి డిఇఇ కిరణ్, ఆర్ఐ భరత్, పంచాయతి కార్యదర్శి అశోక్‌లు హాజరు కాగా అదేరోజు సాయంత్రం వాగు వరద ఉధృతిని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు పరిశీలించి సిబ్బందికి సూచనలు చేసారు.